నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com



ఆరోగ్య కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలి

- ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ రవీందర్‌నాయక్

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రజా ఆరోగ్య కార్యక్రమాలను మండలంలో పకడ్బందీగా అమలుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. ఈసందర్భంగా వారు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండి ప్రతి ఒక్క ఆరోగ్య కార్యక్రమాలను మండల ప్రజలకు అందించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవికాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి, ఎండ తీవ్రత నుండి రక్షించుకునేందుకు పలు సూచనలు చేయాలన్నారు. విరివిగా గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. రక్త నమూనాలు సేకరించి, రక్త పరీక్షలు చేసి, అందుకు అనుగుణంగా మందులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం వైద్యశాలలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వారి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్, రవీందర్, విజయకుమార్, స్థానిక వైద్యాధికారులు అరుణ్ కుమార్, జ్యోతి, పల్లె దవాఖాన డాక్టర్లు డాక్టర్ కల్పన, సునీత, రాకేష్‌లతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యాధికారిని విధుల నుండి తొలగించాలి

నవతెలంగాణ-నర్సంపేట



ఆశా పోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌పై విచారణ చేపట్టాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో యువరాజు మాట్లాడుతూ ఆశాలను నియామకం చేయడానికి హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ జారీ అయిన తర్వాతే ఆశాల నియామకాలు చేపట్టాలని ఉత్తర్వులు ఉన్నాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఈఅధికారి చేతివాటంతో వరంగల్ జిల్లాలో సుమారు 20 మంది ఆశాలను నియామకం చేశారని ఆరోపించారు. ఇన్‌ఛార్జ్ జిల్లా నర్సింగ్ అధికారిగా తప్పించి తను గతంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తిరిగి విధులను అప్పగించడం శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్లు ఎలా అవుతుందన్నారు. ఈతతంగం వెనకాల రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా ఉన్న ఈ అధికారి ఆశా వర్కర్ల పైన గతంలో కూడా మానసిక ఒత్తిడికి గురిచేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన అనేక ఘటనలు ఉన్నాయన్నారు. ఈసమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

తడిచిన సరుకు ఆరబోసుకుంటే మద్దతు ధర కల్పిస్తాం

- రావుల హరీష్‌రెడ్డి, చైర్మన్



నవతెలంగాణ-నెక్కొండ

అకాల వర్షానికి తడిసన రైతుల మొక్కజొన్నలు, ధాన్యం ఆరబోసుకుంటే మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో అకాల వర్షంతో తడిసిన సరుకులను రైతులు మార్కెట్‌లో పోసిన సరుకులను ఆరబోసుకుంటే వ్యాపారులతో మాట్లాడి మద్దతు ధర అందించేలా కృషి చేస్తానన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని మార్కెట్‌లో పోసిన సరుకులన్ని కొనుగోలు చేస్తామన్నారు.

రోడ్లపై వ్యాపారాలను నియంత్రించండి

- ఏనుమాముల సీఐకి ఆటో డ్రైవర్ల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన రహదారిపై చిల్లర మిర్చి వ్యాపారులను నియంత్రించాలని ఆటో డ్రైవర్లు ఏనుమాముల సీఐకి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆటో యూనియన్ నాయకులు ఏనుమాముల సీఐ రాఘవేందర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఎండీ.సలీం, ఉపాధ్యక్షుడు త్రికోవెల వేణు, కార్యదర్శి పాలకుర్తి ప్రసాద్, తదితరులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ గేటు వద్ద ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో తమ ఆటో స్టాండ్ వద్ద బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన కొంతమంది మహిళలు ఎండుమిర్చి వ్యాపారం పేరుతో రోడ్లపై చిల్లర మిర్చి అమ్ముతూ బాటసారులకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. రోడ్లపై చిల్లర మిర్చి వ్యాపారం చేసే క్రమంలో వాతావరణం కలుషితం కావడంతో పాటు మిర్చి ఘాటుతో రైతులకు, వ్యాపారులకు, బాటసారులకు ఇబ్బంది కలుగుతుందని, చిల్లర వ్యాపారం చేసే క్రమంలో మహిళల మధ్య తరచూ గొడవలు పెట్టుకుంటూ రోడ్లపై న్యూసెన్స్ చేస్తూ వాహనాదారులకు, బాటసారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారు. మిర్చి కొనేందుకు వచ్చే వాహనాదారులు రోడ్లపై తమ టూవీలర్ వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, అందుబాటులో ఉన్న ఆటో డ్రైవర్లు టూవీలర్ తీయాలని కోరగా మిర్చి వ్యాపారం చేసే మహిళలు ఆటో డ్రైవర్లను నానా బూతులు తిట్టడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి దాడులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి పోలీసులు జోక్యం చేసుకొని రోడ్లపై చిల్లర మిర్చి వ్యాపారులను నియంత్రించాలని వారు విజ్ఞప్తి చేశారు.

సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన ఎంపీడీవో

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురం, అనంతారం, చౌటపెల్లి, కొంకపాక, గోపనపల్లి గ్రామాల్లో శుక్రవారం స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, వైస్ చైర్మన్ మధుసూదన్ రావు, డైరెక్టర్ మట్టపల్లి గోపాల్‌రావు, కాంగ్రెస్ పార్టీ జమాల్ పురం అధ్యక్షులు జున్ను కనకయ్యయాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజేశ్వర్‌రావు, దామెర నర్సయ్య ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో ఈనెల 11న నిర్వహిస్తున్న జాబ్ మేళాను వరంగల్ జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత ఎన్ రోల్ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు డీఆర్‌డీవో జీఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్



నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణిలు అన్నారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ రామన్నపేటలో అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని అందజేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరు తినే విధంగా సన్న బియ్యం పథకాన్ని ఉగాది పండుగ రోజు హుజూర్ నగర్‌లో ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సన్నబియ్యం పంపిణీని లాంఛనంగా ప్రారంభించారని, నియోజకవర్గంలోని రామన్న పేటలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్ర మాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని, ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పేదల సంక్షేమం కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు వినూత్నం పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ముఖ్య మంత్రి పేద ప్రజల పక్షపాతి అని చరిత్రలో మొదటి సారిగా అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యాన్ని అందజేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, ఎక్స్ కార్పొరేటర్ బుద్ధ జగన్, పూర్‌ఖాన్, ఎండీ.రఫీక్, బొమ్మ సురేష్, ఎంబీ హలీం, గుర్రం మహేష్ తదితరులు ఉన్నారు.

చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు గర్వకారణం: పెద్ది



- జియోగ్రఫీకల్ ఇండెక్స్ (జీఐ టాకింగ్)పై రైతుల్లో హర్షం..
- మాజీ ఎమ్మెల్యేకు ఎఫ్‌పీవో ప్రతినిధుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట ప్రాంతంలో సాగు చేస్తున్న చపాట మిర్చికి జియోగ్రఫీకల్ ఇండెక్స్ ట్యాగ్(జీఐ) దక్కడం గర్వకారణమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఇటీవల దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం(ఎఫ్‌పీవో) రెండేండ్ల క్రితం చపాట రకం మిర్చికి జీఐ టాగింగ్ కోసం ధరఖాస్తు చేసింది. ఈమేరకు ఇటీవల చపాట రకం మిర్చిని గుర్తించి జీఐ టాగింగ్ చేసి అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఈ మేరకు రైతుల్లో హర్షం వ్యక్తం కాగా ఎఫ్‌పీవో ఏర్పాటుకు, జీఐ సర్టిఫికెట్ జారీ కోసం సహకరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని గురువారం రైతు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. జీఐ టాగింగ్‌తో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల పెద్ది సంతోషం వ్యక్తం చేసి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా నర్సంపేట ప్రాంత రైతులు గణనీయంగా పండిస్తున్న నాణ్యమైన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ గుర్తింపు రావడం నర్సంపేట ప్రాంతం రైతులకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. రైతులు ప్రతి ఏటా సాగు చేస్తున్న పంటోత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో లాభసాటి రావాలనే ఉద్దేశంతో 2019లో ఏర్పాటు చేసిన ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనతిలో ఎఫ్‌పీవోలు ఉత్పాదక వ్యాపారాన్ని విస్తరించి లాభాలను గడించాయని సంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాట రకం మిర్చి ప్రత్యేక పంటగా సాగు చేస్తున్నారన్నారు. ఈమిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికంగా తీసుకోగా అధిక ధర లభిస్తుందన్నారు. గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు, ఇతర వ్యాధులు సోకగా ముంబాయి, బెంగుళూరు నుంచి శాస్త్రవేత్తలను పిలిపించి నేషనల్ ల్యాబ్‌ల ద్వారా పరీక్షలు చేయించామని గుర్తు చేశారు. పంటలను ఈవైరస్‌ల నుంచి ఏవిధంగా కాపాడుకోవాలో అవగాహన, తగిన యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయడానికి దోహదపడిందని తెలిపారు. తాజాగా మిర్చికి జీఐ ట్యాగ్ సర్టిఫికెట్ గుర్తింపు సాధించడం గర్వకారణమన్నారు. తెలంగాణ నుంచి జీఐ టాగ్ సాధించిన 18 ఉత్పత్తిగా వరంగల్ చపాట మిర్చి నిలించిందని ఇందుకోసం ముందు చూపుతో నాడు ఆలోచించి మిర్చి, టర్మరిక్, వెజిటేబుల్, ప్యాడితో పాటు ఇతర పంటలకు సంబంధిచి ఎఫ్‌పీవో లను ఏర్పాటు చేశామన్నారు. తద్వారనే నేడు ఈఅంతర్జాతీయ స్థాయి గుర్తింపుకు సాధ్యమైందని చెప్పారు. భవిష్యత్తులో స్పైసిస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హార్టికల్చరర్ పంటలు సాగు చేస్తున్న రైతులకు ఉత్పదాకాల మార్కెటింగ్, సాగుకై సబ్సిడీలు, శాస్త్రవేత్తలో సలహాలు, సూచనలు అందించేందుకు తన వంతు సహకారం అందజేస్తానని చెప్పారు. జీఐ ట్యాగ్ దక్కడానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక సంస్థల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాతినిధ్యం



నవతెలంగాణ -నర్సంపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాతినిధ్యం కల్పిస్తామని యువజన కాంగ్రెస్ వరంగల్ రూరల్ జిల్లా ఇన్‌ఛార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి ఎక్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తేజస్వి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు అవకాశం కల్పిస్తామన్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గ్రామస్థాయిలో" జై బాబు జై భీమ్ జై సమ్మిధాన్ " కార్యక్రమం ద్వారా పాదయాత్రలు చేస్తూ పార్టీని పటిష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ తూర్పు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ సలీమ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెకెరెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, గోర్కంటి నవీన్, పోడేటి వినోద్ కుమార్, వనపర్తి శోభన్, మంద విజయ్, మంద చింటు, దేశి సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

- ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



పైలట్ ప్రాజెక్టుగాలో బాగంగా ఎంపికైన మండలం లోని జమాల్‌పురం గ్రామ పంచాయితీ పరిధిలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. మండలం లోని జమాల్ పురంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాది లెవల్ పూర్తి చేసుకున్న లబ్దిదారులకు ప్రభుత్వం డబ్బులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్, ఐకే పీఏ పీ ఎం.తోటకూరి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి పోశాల దివ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పెంచాలి

సీపీఐ(ఎం) నాయకులు దుర్గయ్య, సాంబమూర్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ



పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు పంచాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య, రంగశాయిపేట ఏరియా కమిటీ నాయకుడు ధర్మారపు సాంబ మూర్తిలు అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేట ఏరియా పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) నాయ కులు సందర్శించారు. ఈసం దర్భంగా వలదాసు దుర్గయ్య, ధర్మరపు సాంబమూర్తిలు మాట్లా డుతూ వర్ధన్నపేట నియోజకవర్గం తిమ్మాపూర్ హవేలిలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.కోట్లాది ఖర్చు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని, ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ లబ్ధిదారులకు పంచ లేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయిన పేదలకు ఇండ్లు పంచకపోవడం బాధాకరమన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన పేదలకు పంచక పోవడం వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి అర్హులైన వారిని గుర్తించి పంపిణీ చేయాలని, లేని పక్షంలో లబ్దిదారులను పెద్ద సంఖ్యలో సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ (ఎం)ఏరియా కమిటీ సభ్యులు మంజుల, ఉదయశ్రీ, స్వాతి, రజియ, రజిని, శమీన, మల్లయ్య, ప్రకాష్, కృష్ణ, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలో చేదే బావిలో పడి ప్రమాదవశాస్తూ వ్యక్తి మృతి చెందిన సంఘటన నెక్కొండలో జరిగింది. నెక్కొండకు చెందిన కక్కెర్ల యాదగిరి (59) తన చిన్న కూతురు కిరాయికి ఉంటున్న ఇంటి వద్ద చేద బావిలో పిల్లి చనిపోగా పిల్లిని బయటకు తీయుటకు యాదగిరి తాడు పట్టుకుని బావిలోకి దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లు ఎస్సై మహేందర్ చెప్పారు. మృతిని భార్య కక్కర్ల నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామన్నారు.



అకాల వర్షానికి అన్నదాతలు ఆగమాగం..!

- మార్కెట్, రోడ్లపై ఆరబోయగా తడిసిన మక్కల రాశులు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి రైతన్నలు ఆగమాగమయ్యారు. చేతికి వచ్చిన పంట ఆరబోసి అమ్మేందుకు సిద్ధం చేయగా ఆపంట కాస్త అకాల వర్షానికి తడిసి ముద్దవ్వడంతో రైతులు జాన్కీ, కస్నా, మంజితోపాటు పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. మార్కెట్‌తో పాటు ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారులపై రైతులు మొక్కజొన్నలు, వరి ధాన్యం ఆరబోశారు. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఆరబోసిన మొక్కజొన్నలు, వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో రాశులపై కప్పిన పరదాలు కొట్టుకోపోగా సరుకు పూర్తిస్థాయిలో తడిచి ముద్దయింది. మార్కెట్‌లో మొక్కజొన్నల ఆరబోసుకున్న రైతులను మందలించగా కన్నీరు పెట్టుకుంటూ చేతికి వచ్చిన పంట నీళ్ల పాలయిందంటూ బోరున విలపిస్తున్నారు. పూర్తిస్థాయిలో ఎండిన సరుకులు అకాల వర్షానికి తడువగా కొనుగోలు చేస్తారోచేయరో అంటూ మదనపడుతూ ఆందోళన చెందుతున్నారు. తడిసిన మొక్కజొన్నలను ఆరబోసుకుంటే కొనుగోలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

వైభవంగా విగ్రహ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రామనామ స్మరణతో అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. ఈవేడుకలకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్వతగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సదుపాయాలు కల్పించడంలో తగిన జాగ్రత్తలు మెళకువలు తీసుకున్నారు.

జర్నలిస్టు దారమోని గిరీష్‌పై దాడికి ఖండన

నవతెలంగాణ-నర్సంపేట



జర్నలిస్టు దారమోని గిరీష్‌పై దాడి అమానుషమని మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన చిత్రగుప్త ఛానల్ అధినేత, సీనియర్ జర్నలిస్టు గిరీష్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సామాజిక, రాజకీయంగా మీడియా రంగంలో రాణిస్తుండగా ముదిరాజ్ బిడ్డలపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఒక వ్యక్తిపై 20 మందిపైగా రెండు దఫాలుగా దాడి చేయడం బాధకరమన్నరు. గిరీష్, అతని కుటుంబ సభ్యులను దాడి చేసిన దుండగులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మెపా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందన్నారు. జర్నలిస్టు కుటుంబానికి గిరీష్ కుటుంబానికి మెపా అండగా ఉంటుందని తెలిపారు.

అదుపుతప్పి డ్రైనేజీ కాలువలో పడిన కారు

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని సికేఎం కళాశాల నుండి ఎంహెచ్ నగర్ మీదుగా కాశిబుగ్గకు వెళ్లేదారిగుండా ప్రయాణిస్తున్న కారు శుక్రవారం ప్రమాదవశాత్తు డ్రైనేజీ కాలువలు పడింది. ఈసందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఈప్రాంతంలో సీసీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ లోతుగా ఉండటం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి డ్రైనేజీని రోడ్డుకు సమానంగా ఎత్తు లేపి, వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. గత ప్రభుత్వం డ్రైనేజీ నిర్మాణాన్ని అస్తవ్యస్తంగా చేపట్టిన వల్లే తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

సీపీ సన్‌ప్రీత్‌సింగ్‌కు అనిల్‌రావు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి



నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు నాయకులు, తదితరులు ఉన్నారు.

బాలికల స్వీయ రక్షణపై ప్రత్యేక శిక్షణ శిబిరం



నవతెలంగాణ-నక్కలగుట్ట

ఆత్మరక్షణ కోసం శిక్షణ ప్రతి విద్యార్థికి అవసరమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియం, హనుమకొండలో బాలికల స్వీయ రక్షణకై యూఎస్ఏలో స్థిరపడిన గ్రాండ్‌మాస్టర్ గూడూరు సుధాకర్‌చే (బ్రూస్) ఆత్మ రక్షణ మెలుకువళ(సెల్ఫ్‌డిఫెన్స్) శిక్షణశిబిరాన్ని శుక్రవారం నాయిని రాజేందర్ రెడ్డి,హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ అశోక్‌కుమార్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బిన్నీలక్ష్మన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటపవన్, బాలికలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సఖి అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

సఖి అవగాహన కార్యక్రమం హనుమకొండ, వివో కమ్యూనిటీ హాల్ లో మహిళ శిశు సంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి, కేస్ వర్కర్ అనూషలు సఖి సెంటర్ ముఖ్యఉద్దేశాలు, సేవలను వివరించారు. సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందన్నారు. అదే విధంగా 08702452112, 7382983088 అనే నెంబర్‌లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుందన్నారు. ఈ సదస్సులో వివోఏ రజిత, ఎస్‌హెచ్‌జి గ్రూప్ లీడర్స్, మెంబర్స్ లు పాల్గొన్నడం జరిగింది.

పరకాల పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ



నవతెలంగాణ-పరకాల

వరంగల్ పోలీస్‌కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవా రం డివిజన్ పరిధి లోని పరకాల పోలీస్‌స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్‌పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలునమోదవుతాయి. స్టేషన్‌పరిధిలో ఎన్ని సెక్టార్లు వున్నాయి, సెక్టార్ వారిగా ఎస్‌ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత సెక్టార్ ఎస్‌ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోలీస్‌కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. సీపీ వెంట ఈస్ట్‌జోన్ డీసీపీఅంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్‌బాబు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-ఆత్మకూరు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్ర గాయాలైన సంఘటన ఆత్మకూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. ఆత్మకూరు సీఐ ఆర్.సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నీరుకుల్ల రహదారిపై ఉన్న హెచ్‌పీ నూతన పెట్రోల్‌పంపు సమీపంలో శుక్రవారం సాయంత్రంరోడ్డు ప్రమాదం జరిగింది. నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన కూచన నవనీత్, జూనూరి జగదీష్, పోరిక విష్ణు అనే ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై నీరుకుల్ల గ్రామం నుండి చలివాగు క్రాస్ వైపు వెళ్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న హైవే లైన్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సీఐ తెలిపారు. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108 వాహనంలో ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించి, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కమిటీలు వేయాలని ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం హనుమకొండకు బస్సు యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా కాళోజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గఇంచార్జి సీనియర్ న్యాయవాది వోడపల్లి శ్యామ్‌కృష్ణ, హనుమకొండ అసెంబ్లీ నియోజ ఇంచార్జి న్యాయవాది అనుముల రమేష్‌ల నేతృత్వంలో చిల్డ్రన్స్‌పార్కు వరకు పాదయాత్ర నిర్వహిం చి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళిలు అర్పించారు.

అనంతరం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్య మ కారుల పట్ల నిర్లక్ష్య ధోరణిని అవాలంభిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బాల్నే శ్రీనివాస్, న్యాయవాదులు కొంగరి రాజు, రాజేంద్ర ప్రసాద్, ఎండి.రఫీ, జమ్ముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) మండల విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేడు నిర్వహించనున్న సీపీఐ (ఎం) కాజీపేట మండల విస్తృ తస్థాయి సమావేశాన్ని జయ ప్రదం చేయాలని కాజీపేట మం డల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య పిలుపునిచ్చారు. శుకవ్రారం దర్గా ఏరియా కమిటీ సమావేశం జంపాల రమేష్ అధ్యక్షతన శుక్రవారం దర్గా లో నిర్వహించగా హాజరైన మండల కార్యదర్శి సాంబయ్య మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు దర్గా పిఎఫ్ ఆఫీస్ రోడ్డులో గల కనకదుర్గ ఫంక్షన్ హాల్లో కాజీపేట మండల సిపిఎం పార్టీ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రజా సమస్యలపై ముఖ్యంగా ఇండ్లు ఇళ్ల స్థలాలు, పూర్తయిన డబుల్ బెడ్‌రూములు పంచాలని, గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు, అన్ని రకాల పింఛన్లు సమస్యల పైన రాంపూర్ డంపింగ్ యార్డ్ సమస్యలపై కాజీపేట, దర్గా రైల్వే బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేసే విధంగా, రైల్వే సమస్యలపై మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు ఇతర ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించి రాబోవు కాలంలో ప్రజా పోరా టాల ద్వారా ప్రజల హక్కులను పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించబోతున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య,బోట్ల చక్రపాణి హాజరవుతున్నారని, కాజీపేట మండలంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖాకార్యదర్శులు, పార్టీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ దర్గా ఏరియా కమిటీ సభ్యులు పోతర బోయిన సర్వయ్య, గద్దల భద్రయ్య, తాళ్ల శ్రీను, మొగిలి, సోను తదితరులు పాల్గొన్నారు.



24న పీపీటీ ప్రవేశ పరీక్ష కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 24న టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్రోగ్రెస్ టెస్ట్(పిపిటి) ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ భవన్‌లో జరిగిన సమావేశంలో ప్రవేశ పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ 4,5,6వ తరగతి విద్యార్థులకు 5,6,7 తరగతుల ప్రవేశం కోసం నిరుపేద కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు లేని విద్యార్థులు ఈ పరీక్ష రాయవచ్చని తెలిపారు. 80 మార్కులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలుగు, గణితం , ఇంగ్లీష్, పరిసరాల విజ్ఞాన శాస్త్రం సంబంధించి ప్రశ్నలు ఇవ్వబడతాయన్నారు. అర్హత పొందిన విద్యార్థులకు డిగ్రీ వరకు ఉచిత హాస్టల్ ప్రవేశంతో కూడిన ఉచిత విద్య అందజేస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9948782101, 917013925656 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తులు చేయడానికి ఈనెల 18 తుదిగడువుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రాజారామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్ ,కే సదానందం, కే.మోజేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-పరకాల

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మంజూరు చేసిన అభివద్ధి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధి పనుల పురోగతిపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, కెఆర్ నాగరాజు, సిపి సన్ ప్రీత్ సింగ్, కలెక్టర్లు డాక్టర్ సత్యశారద, పి.ప్రావీణ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలతో కలిసి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌లోని ఇండస్ట్రీల్లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు గాను స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా స్థానికులకు నైపుణ్యం కల్పించి నియమించు కోవాలని అన్నారు. యంగ్ వన్, గణేష ఈకో టెక్స్టైల్స్ కంపెనీల ద్వారా నిర్వహణ గురించి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజిఐఐసి) డైరెక్టర్ ధరణీకాంత్ మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఆర్అండ్ఆర్ లేఔట్‌లో పట్టాలిచ్చిన 863 రైతులకు వారి అభ్యర్థన మేరకు 50 గజాల నుండి 75 గజాలకు అందించుటకు టిజిఐఐసి ద్వారా అదనంగా రెండు ఎకరాల భూమి కేటాయించినందున వెంటనే తిరిగి లేఅవుట్ ప్లాట్లు చేసి రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో చేపడుతున్న అభివద్ధి గురించి అంతర్గతంగా బీటీ రోడ్లు పూర్తయ్యాయని, స్టార్మ్ వాటర్ డ్రైన్, విద్యుత్ సప్లై పనుల టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని, ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశుసంవర్ధక శాఖ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపగా. దీనికి అదనంగా కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్ (ఎంఎస్ఎంఈ) జిడిపి పథకం క్రింద 10.10 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కనీస మౌళిక వసతులైన రోడ్లు, డ్రైన్స్, మంచినీటి సరఫరా, సంప్, పరిపాలన భవనం నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని జులై 2025 నాటికి పూర్తవుతాయని తెలిపారు. వర్షాకాలంలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నివారణ నిమిత్తం నాలా అభివృద్ధి పనుల పై సమీక్షిస్తూ లుజ్ సైల్ ఉన్నందున సాంకేతికపరంగా రీ డిజైన్ చేసి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

గ్రీనరీపై సమీక్షిస్తూ రోడ్లకు ఇరువైపులా సెంట్రల్ మీడియంలో గుర్తించిన కొన్ని ప్రధాన ప్రాంతాల్లో అటవీ ఉద్యానవగల శాఖల సంయుక్త సంయుక్తంగా మొక్కలు నాటి పచ్చదనం పెంచనున్నట్లు కలెక్టర్ తెలుపగా దీనికి ఆయా పనులు వర్షాకాలం ప్రారంభం వరకు పూర్తి అవ్వాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.సంగేమ్, గీసుకొండ మండలాల్లో గుడుంబాకు బానిసైన వారిని చైతన్యం కల్పించాలని శాసనసభ్యులు రేవుల ప్రకాశ్ రెడ్డి కోరగా, గుడుంబా పై ఉక్కు పాదం మోపాలని అందుకుగాను ఎక్సైజ్ పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీనికి తోడుగా రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్ల కలెక్టర్లు ప్రత్యేక చొర తీసుకోవాలని మంత్రి సూచించారు.పరకాల నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోనీ మహిళకు గీసుగొండ, సంగెం మండలాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 51 బ్యాచ్‌లను ఏర్పాటు చేసి 1717 మంది మహిళలకు శిక్షణ కల్పించి శిక్షణ పూర్తి చేసుకున్న 82 మంది మహిళలకు మంత్రి చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు కైటెక్స్ యంగ్ వన్ గణేశా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి



- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్

నవతెలంగాణ-నయీంనగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు మే 20న అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణలో లేబర్‌కోడ్‌లను రాష్ట్ర ప్రభుత్వం అనధికారికంగా అమలు చేస్తుందని తక్షణమే అలాంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 8 గంటలకు పనికి బదులు 12గంటలు తక్కువ వేతనాలతో ఈఎస్ఐ, పిఎఫ్ లేకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని గౌరవ వేతనం పేరుతో స్కీం వర్కర్లకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నిర్బంధం ద్వారా పోరాటాలను అణిచివేస్తుందని ఇదిసరికాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సీఐటీ యూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 14 వరకు నిర్వహించే సామాజిక న్యాయ వారోత్సవాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6న బిటి రణదీవే వర్ధంతి, 8, 9,10 తేదీల్లో సామాజిక సంఘీభావ నిధి సేకరణ ,10న విమల రణదీవే జయంతి, 11న పూలే జయంతి , 12న రాష్ట్రసెమినార్, 13న బైక్ ర్యాలీలు, 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలనికోరారు. మే 1న ప్రపంచ కార్మిక దినాన్ని వాడవాడలా పండుగలాగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, మెట్టు రవి, పెండ్యాల రవి, ఎన్ రజిత, జనగాని శ్వేత, శ్రీవాణి ,జమున ,సమ్మక్క, రవికుమార్ రాంచందర్ ,యాస బాబు, కళావతి, మహేష్, శోభ, మంద మల్లేశం లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబ్బులు వసూల్ చేస్తే జైలుకు పంపిస్తా

- ఇందిరమ్మ ఇండ్ల పనులకు శంకుస్థావన
- గట్టుకానివర్తిలో జైబాపు, జైభీమ్, సంవిధాన్ పాదయాత్ర
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పథకాలు కాని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ ప్రజల వద్ద నాయకులు గాని అధికారులుగాని డబ్బులు వసూల్ చేస్తే వారిపై కేసులు పెట్టించి జైలుకు పంపిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు మండలంలోని గల్లికానిపర్తి గ్రామంలో కుదినమ్మకండ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనచేశారు. అనంతరం విక్టర్ యూత్ అధ్యక్షుడు బొమ్మకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జైబావు. జై భీమ్ జై సంవిధాన్ పాత్రయాత్రను ఎమ్మెల్యే గండ్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన ఉండడమే లక్ష్యంగా జైబాపు. జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని అంబేద్కర్ గాంధీలాంటి వాళ్ల ఆలోచనలతో కూడిన పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపీ అణగదొక్కాలని చూస్తుందని కేంద్ర మంత్రి అమిత్‌షా అవమానించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని అధికారుల వద్ద పెత్తనం చేలాయిస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారం ఉందని మిడిసిపడితే చట్టంచూస్తూ ఊరుకోదు



నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం ఉందని ఏది పడితే అది చేస్తామంటే చట్టం చూస్తూ ఊరుకోదని తెలంగాణ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. హెచ్‌సియూ భూములను పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి సర్కార్‌కు చెంపపెట్టన్నారు. రేవంత్‌రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది పరాకాష్ట అని పేర్కొన్నారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీంకోర్టు ఆంక్షలు వేసిందని గుర్తు చేశారు. పర్యావరణాన్ని కాపాటంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినప్పుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభపరిణామమని అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డులో పర్యావరణానికి వన్య ప్రాణుతో కలకల్లాడుతున్న ఈ ప్రాంతాన్ని సీఎం ప్రభుత్వ ఆస్తులకు ధర్మకర్తగా వ్యవహరించాలే తప్ప, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బ్రోకర్‌గా రేవంత్ రెడ్డి వ్యవహరించడం చాలా విడ్డూరమని ఎద్దేవా చేశారు. అపర మేధావి అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి సుప్రీం కోర్టు నాలుగు సార్లు పార్టీ ఫిరాయింపుపై మందలించిన సిగ్గులేకుండా, దానికి సరియైన సమాధానం ఇవ్వకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారని దుయ్యబట్టారు. ఆగ మేఘాల మీద దేవాదుల మూడవ దశ పనులను ప్రారంభించి, నియోజకవర్గ ప్రజలకు చుక్క నీరు కూడా అందివ్వకుండా తెలంగాణ ప్రజల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా దేవాదుల ప్రాజెక్టుపై దృష్టిసారించి సాగునీరం దించాలని మందలించారు. ఈనెల 27న ఎల్కతుర్తి సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ బీఆర్ఎస్ 25వ సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, రైతుశ్రేణులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కీర్తి వెంకటేశ్వర్లు, బొడ్డు ప్రభుదాస్, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,ఆకుల కుమార్,కర్ర సోమిరెడ్డి, బేర హరీష్, బేర మధుకర్, లక్క శ్రీనివాస్, మామిడి రవీందర్, రాజారపు సుమన్, మహేందర్, ఇంద కృష్ణ, కురుసపల్లి రమేష్, బొడ్డు రమణాకర్, బొడ్డు విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఏ మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించిన సతీష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ గా నూతనంగా ఎన్నికైన పల్లకొండ సతీష్ శుక్రవారం హనుమకొండ ఆర్టిఎ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ముందుగా హనుమకొండలోని అంబేద్కర్ కాశ్య విగ్రహానికి పూలమాలవేసి అనంతరం అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా ఆర్టిఏ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తనను నమ్మి పదవి రావడానికి సహకరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు నిలిపేలా పనిచేస్తానని అన్నారు.



జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి

- టిడబ్ల్యూ జేఎఫ్‌లో చేరిన పలువురు జర్నలిస్టులు
- పరకాలలో మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమం



నవతెలంగాణ-పరకాల

జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి.రాజుపిలుపునిచ్చారు.శుక్రవారం పరకాలలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు గూడెల్లి నాగేంద్ర ఆధ్వర్యంలో టిడబ్ల్యుజెఎఫ్ లో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన జర్నలిస్టుల సమస్యలు అగమ్య గోచారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు జర్నలిస్టుల మీద దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ఇవేకాకుండా జర్నలిస్టులు అక్కడక్కడ అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భాలు కూడా ఉంటున్నాయన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తత్సారం చేస్తున్నాయన్నారు. కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టు సంక్షేమ కుంటుపడుతుందని రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నాయన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాజు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జిల్లా కార్యదర్శి గోపాల్, దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, సత్యం, సందీప్, నాగరాజు, సంతోష్, మనోహర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సహజ సంపద నశిస్తే భావితరాలకు ముప్పు



నవతెలంగాణ-నక్కలగుట్ట

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రాంతానికి ఊపిరి అందిస్తుంది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400ఎకరాల అడవి విధ్వంసం గూర్చి ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున హనుమకొండ నక్కలగుట్టలోని హరిత హెూటల్ నందు చర్చా కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ చీఫ్‌విప్, దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జీవులను ఛిద్రం చేస్తూ, చెట్లను, జీవుల ఆవాసాలను, నీటి వనరులను, పర్యావరణ చట్టాలను, అటవీ చట్టాలను తుంగలోతొక్కి కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ, జీవవైవిద్యాన్ని నాశనం చేస్తున్నారన్నారు. పర్యావరణవేత్త పిట్టల రవిబాబు మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై వివిధ రకాలైన జీవరాసులను నాశనం చేయడం అత్యంత దారుణం అన్నారు. పర్యావరణవేత్త రతన్‌సింగ్ మాట్లాడుతూ నీరు, భూమి, ఖనిజాలు, చెట్లు వంటివి పరిమిత వనరులు కాబట్టి వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగించాలన్నారు. సహజ వనరుల సంపద నశిస్తే రాబోయే తరాలకు మనుగడ సాగించడం ఒక సవాల్ గా మారుతుందని హితవు పలికారు

మాజీ మేయర్ టి.రాజేశ్వరరావు మాట్లాడుతూ మనిషి తన అస్తిత్వం కోసం ప్రకతిని నాశనం చేయడం దారుణమని, 400 ఎకరాలల్లో అడవి నివిధ్వంసం చేయడం ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయమేనని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పౌర సమాజం పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్త నిఖిత, అరవింద్ ఆర్య, పరికిపండ్ల వేణు, శ్యామ్, కమలాకర్ స్వామి, విద్యార్థి నాయకులు శరత్,రాకేష్ యాదవ్, బైరపాక ప్రశాంత్, శ్రీకాంత్ చారి, వీరస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నందనంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్

నవతెలంగాణ-ఐనవోలు

ఏఐసీసీ, టీపీసీసీ, ఎమ్మెల్యే కే ర్.నాగరాజు ఆదేశాలనుసారం సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్డిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు దూసరి ప్రసాద్, నందనం గ్రామపార్టీ అధ్యక్షులు బండి సంపత్ గౌడ్ నేతత్వంలో జై భీం,జై బాపు, జైసంవిధాన కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కోఆర్డినేటర్ బొజ్జ సమ్మయ్య యాదవ్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య జడ్పీటీసీ కాంటెస్టెంట్ పోలేపల్లి బుచ్చిరెడ్డి ,మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిశ,జిల్లా ఉపాధ్యక్షులు రూపురెడీ సాయిరెడ్డి,ఎస్సీ సెల్ యకర సాంబయ్య,బీసీ సెల్ రావుల రవి, మైనారిటీ సెల్ రహీమ్ పాషా,మండల నాయకులు జెట్టబోయిన రాజు పాల్గొని విజయవంతం చేశారు.

అంకిత భావంతో పని చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్

నవతెలంగాణ-గణపురం



నూతనంగా ప్రమోషన్ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నూతనంగా ప్రమోషన్ పొందిన గెజిటెడ్ ప్రధానో పాధ్యా యులు ఎల్ఫెఎల్ ప్రధానో పాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఇస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాలకు సంబంధించిన సూచనలు ఇచ్చారు.

అధిక కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

నవతెలంగాణ-ములుగు



మండలంలోని జంగాలపల్లి గ్రామంలో విద్యుత్తు శాఖ వేసవి ప్రణాళికలో భాగంగాలో ఓల్టేజ్ సమస్యను ఎదుర్కోవడానికి తగిన ప్రణాళికతో ముందుకెళున్నట్టు ఏఈ బానోత్ రవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్ లోడుతో ఉన్న విద్యుత్తు నియంత్రికలను గుర్తించి వాటికి అదనంగా అధిక కెపాసిటీ ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను అమర్చుతున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం ములుగు సెక్షన్ పరిధిలో జంగాలపల్లి గ్రామంలో 63కెవిఎ ట్రాన్స్ఫార్మర్ బిగించామని తెలిపారు. దీంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు సబ్ ఇంజనీర్ హరీష్, లైన్‌మెన్ జీవన్, ఏఎల్ఎం రాజేశ్వర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1నుండి పిడిఎస్‌లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు. గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం, మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాభితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14చివరి తేదీ అని తెలిపారు. అనంతరం రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐయితా ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, పౌర సరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ,తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

సురక్షితమైన తాగునీరు అందించడమే ధ్యేయం

మల్లారం జీపీ కార్యదర్శి చెలుకల రాజుయాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

వేసవిలో మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా సురక్షితమైన తాగునీరు అందించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లుగా మండలంలోని మాల్లారం గ్రామపంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ తెలిపారు.శుక్రవారం గ్రామంలోని జిల్లా పరిషత్ హస్కూల్ ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంకును జీపీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేస్తున్న పనులను పర్యవేక్షణ చేశారు.ట్యాంక్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

వైద్య సేవలపై రోగులకు నమ్మకం కల్పించాలి

మెరుగైన వైద్య సేవలు అందించాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్న రోగులకు వైద్యం అందిస్తున్న డాక్టర్లపై నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పని చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెంట్, జిల్లా వైద్య నిపుణులు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బందితో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి జిల్లా లో రోగులకు అందిస్తున్న వైద్యంపై పిహెచ్‌సిల వారిగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్లుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు, ప్రేమ ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించిన పక్షంలో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరనీ, రోగులు ప్రైవేట్ ఆస్పత్రులు పోకుండా సేవలందించాలని అన్నారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారంలో ప్రధాన ఆస్పత్రిలో ఉన్నాయని, ప్రధాన ఆస్పత్రులతో పాటు ఇతర ఆసుపత్రులలో యువ వైద్యులు ఉన్నారని మానవతా దక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది జవాబు తనంగా ఉంటూ వైద్య సేవలను కొనసాగించాలని, ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకునే జాగ్రత్తల పట్ల ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలను చేయాలని, ఆరోగ్య సిబ్బందికి ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించాలన్నారు.జిల్లా పేరును వైద్య సేవలో రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ ఎండాకాలంలో ఏర్పడే ఆరోగ్య సమస్యలకు తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందుల కొరత ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని, నిధులను మంజూరు చేసి మందులను సమకూరుస్తామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెంట్ జగదీశ్వర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ రణధీర్ జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ డాక్టర్ ప్రేమ్ సింగ్ గైనకాలజిస్టులు ఆర్థోపెడిక్స్ జనరల్ మెడిసిన్ ఛాతి వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు చర్మ వైద్య నిపుణులు మరియు డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పూర్ణ సంపత్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.



తాడిచెర్లలో ఆర్ఓఆర్ ప్లాంట్ నిర్మించాలి

ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్‌కు వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్లలోని కాపురంలో బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ సీఎస్ఆర్ నిధుల ద్వారా తాడిచర్ల ప్రజలకు తాగునీటి కోసం ఆర్ఓఆర్ ప్లాంటును నిర్మించాలని ఏమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ రాజుకు శుక్రవారం తాడిచర్ల, కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేశారపు రవి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాడిచర్లలోని పజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, పంట పొలాల వద్ద రైతుల బోర్ మోటార్ల నుంచి తాగునీటిని తెచ్చుకుని తాగుతున్నారని అన్నారు. కావునా తాగునీటి సమస్యను తీర్చాలని వినతిలో కోరారు.

బస్ సౌకర్యాన్ని కల్పించాలి

తాడిచెర్ల నుండి కొయ్యూరు వరకు ఏమ్మార్ కంపెనీ తరఫున బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మరో వినతి పత్రం ద్వారా ఏఎమ్మార్ కంపెనీకి విన్నవించారు. తాడిచర్లకు ఇతర గ్రామాల ప్రజలు కొయ్యూరు ద్వారా రావడానికి ఎలాంటి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తాడిచర్ల, మల్లారం ,చిన్నతుండ్ల, పెద్దతుండ్ల గ్రామాల ప్రజలు కొయ్యూరుకు, ఆర్డిఓ ఆఫీస్ కాటారం వెళ్లడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. దీనికి విశ్వనాథరాజు సానుకూలంగా స్పందించినట్టు రవి తెలిపారు.



రామాలయ కమిటీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రామాలయంలో, అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రాలైన కోటగుళ్లు గణపేశ్వరాలయం, రెడ్డిగుడి, నాగలింగేశ్వర ఆలయం, గ్రామ దేవతలను పోచమ్మ తల్లి భూలక్ష్మి అమ్మవార్లకి, రామాలయ కమిటీ సభ్యులు సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆహ్వానం పత్రికను ఆలయాల్లో అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్‌గౌడ్, బటిక స్వామి, దెయ్యాల భద్రయ్య, మూటపోతుల రాజన్నగౌడ్, మాదాస్ అర్జున్, బూర రాజగోపాల్‌గౌడ్, మాదాసు మొగిలి, పాండవుల భద్రయ్య రావుల సురేష్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కేంద్రం-1 నూతన భవన నిర్మాణానికి శుక్రవారం మండల పరిషత్ అధికారి శ్యామ్ సుందర్, తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించినట్లుగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఈ సెంటర్ నిర్మాణం కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.12 లక్షల నిధులు మంజూరైనట్లుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సౌజన్య, మాజీ వార్డు సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్షం వల్ల రంగు మారిన మిర్చిని కొనుగోలు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం



మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అకాల వర్షం వల్ల రంగు మారిన మిరపకాయలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... భారీ వర్షానికి ములుగు జిల్లాలో వందలాది ఎకరాలలో మామిడి తోటలు రాలిపోయి భారీ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాలో మిర్చి తడిసి పోయిందని అన్నారు. వడగండ్ల వాన కారణంగా గోవిందరావుపేట మండలంలో కోతకు వచ్చిన వరిపంట నాశనం అయిందన్నారు. ములుగు జిల్లాలో పట్ట నష్టం వివరాలను వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారులు సర్వే చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు వరికి రూ.30వేలు, మిర్చికిరూ.3లక్షల పైగా ఎకరానికి పెట్టుబడి పెట్టారన్నారు. పంట నష్టం అంచనా వేసి రైతులకు ప్రభుత్వం పంట నష్టాన్ని తక్షణమే అందించాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివరావు జిల్లా కార్యదర్శివక సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎండి దావూద్ పొదిళ్ల చిట్టిబాబు, వెంకటాపురం వాజేడు మండల కార్యదర్శి వాసు, కొప్పుల రఘుపతి జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు, కట్ల నర్సింహచారి, తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, దుర్గి చిరంజీవి, జజ్జరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో కూలీలను పెంచాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు కూలీలను పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు.గురువారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని, ఉపాధి హామీ పథకం పనులు చేపట్టేందుకు లేబర్‌ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఈ మూడు నెలల్లో 80రోజుల పని దినాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకం చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు.

యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 50శాతం మహిళా సంఘాలకు కేటాయించాలని, మహిళా సంఘాల జాబితా తయారు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎంపిక చేసిన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా మహిళలకు కమిషన్ వస్తుందని తద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ఆ కమిషన్ దోహదపడుతుందని తెలిపారు. చేయూత (వృద్ధాప్య పింఛను) పొందుతున్న వ్యక్తి భర్త లేదా భార్య మరణిస్తే వారిలో జీవించి ఉన్న ఒకరికి పింఛను మంజూరు చేయుటకు మున్సిపల్, మండల స్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు.

ఆత్మహత్య చేసుకున్న రైతులకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సహాయం అందచేయుటకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్లు పొందిన దివ్యాంగులు సదరం నుండి యుడిఐకి మార్చుటకు దివ్యాంగులకు అవగాహన కల్పించి యుడిఐకి మారేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూన్ 2వ తేదీ నుండి యూనిఫామ్స్ పంపిణీ చేయాల్సి ఉన్నందున మండల స్థాయిలో యూనిఫామ్స్ కుట్టడానికి స్వయం సహాయక మహిళా సంఘాలను ఎంపిక చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో 267 పాఠశాలల్లో 4 అంశాలలో 940 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 381 పనులు పూర్తయ్యాయని 559 పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేసేందుకు ఈ నెల 11వ తేదీ వరకు అన్ని బిల్లులు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బిల్లుల చెల్లింపు కోసం కార్యాలయాలకు వస్తున్నారని, సంవత్సరం నుంచి ఎందుకు పెండిగ్ ఉంచారని పిఆర్, గిరిజన ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం డివిజన్‌లో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక అందజేయాలని సూచించారు. మంజూరైన ఇండ్ల పనులు చేపట్టేందుకు తక్షణమే మార్కింగ్ చేయాలని ఆదేశించారు. మండల వారీగా మంజూరైన ఇండ్లు ప్రగతి వివరాలను ఎంపీడీఓలను అడిగి తెలుసుకున్నారు. నూతన రేషన్ కార్డులు జారీ కొరకు మీ సేవా, ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన ప్రతి దరఖాస్తు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, డిఆర్డిఓ నరేష్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ఆర్డిఓ రవి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

భూ సేకరణకు రైతులు సహకరించాలి

కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)



చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ లోభాగంగా నిర్మించనున్న ప్రధాన కెనాల్స్ కోసం అవసరమయ్యే భూ సేకరణకు రైతులు సహకరించాలని భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ కోరారు. కాటారం మండలంలో గుమ్మాళ్లపల్లి, ఆదివారంపేట, ఒడిపిలవంచ, వీరాపూర్, రఘుపల్లి, జాదారావుపేట గ్రామాల్లో భూసేకరణ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత భూ నిర్వాసితుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. ఆదివారంపేట చెరువు నుంచి ఆయా గ్రామాలకు కాల్వల ద్వారా నీరు చేరవేయడం కోసం కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికోసం 45.39ఎకరాల మేర భూమి సేకరించినట్లు చెప్పారు. ఎక్కువ భూమి కోల్పోతున్నప్పటికీ సర్వే అధికారులు రికార్డుల్లో తక్కువ భూమి నమోదు చేశారని, నష్టపరిహారం పెంచాలని, కెనాల్ అలైన్మెంట్ మార్చాలని పలువురు రైతులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో కోల్పోయిన భూములకు పరిహారం పూర్తిస్థాయిలో అందలేదని ఆయనకు విన్నవించారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని సబ్ కలెక్టర్ రైతులకు నచ్చజెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, భూ సేకవరణ విభాగం, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తు చేసుకోవాలి

ఎంపీడీవో ఎల్ భాస్కర్

నవతెలంగాణ-గణపురం

రాజీవ్ యువ వికాసం పథకంలో వివిధ రుణాల కోసం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, ఇతర కులాల వారు ఆర్థికంగా వెనుకబడిన యువతీ యువకులు ఈ నెల 14తారీకు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్. భాస్కర్ ఒక ప్రకటనలు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులు ఒక జిరాక్స్ సెట్టును స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులతో పాటు కావలసిన ధృవీకరణ పత్రాలను అప్లోడ్ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

పసరా ఎస్ఐ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించ బడుతాయని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కమలాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలోని రామాలయం దేవాలయంలో పగడాల మధు సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ఎస్ఐ కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయన్నారు. పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వ్యాపార దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గృహ సముదాయాలలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని అన్నారు. ఏదైనా నేరం చోటు చేసుకున్నప్పుడు వాటి దర్యాప్తులో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. అందరూ సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలుసుకొని, వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు ముద్దబోయిన రాము, బుర్ర సురేందర్, బొమ్మగాని శ్రీనివాస్, మడిపల్లి శ్యామ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



మనోజ్‌రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

రెడ్డి సంఘంలోని మనందరం గర్వించదగ్గ వ్యక్తి మనోజ్‌రెడ్డి అని రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ ఫలితాల్లో అద్భుతంగా రాణించిన మనోజ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మనోజ్‌రెడ్డి మన జిల్లాకు మన మండలానికి మన సంఘానికి తల్లిదండ్రులకు గ్రామానికి ఒక మంచి పేరు సాధించి పెట్టారని అన్నారు. రెడ్డి సంఘం గర్వంగా చెప్పుకునే అవకాశం మనోజ్‌రెడ్డి ద్వారా మనకు కలిగిందని అన్నారు. టీజీపీఎస్సీ ఫలితాల్లో రాష్ట్రంలో 394వ ర్యాంకు సాధించి మనోజ్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా రెడ్డి సంఘం అధ్యక్షురాలు గోలీ వినోద, సూడి శ్రీనివాస్‌రెడ్డి, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి దేవరపల్లి మల్లారెడ్డికొత్త సుధాకర్‌రెడ్డి, బురెడ్డి మధుసూదన్‌రెడ్డి, రావుల సంపత్‌రెడ్డి, మిర్యాల యాదగిరి రెడ్డి కొమ్మూరి సంజీవరెడ్డి మట్ట వెంకటపాపిరెడ్డి, వంగాల సోమిరెడ్డి, బద్దం లింగారెడ్డి, రెడ్డి కరుణాకర్‌రెడ్డి, గడ్డం లింగారెడ్డి, సామ సమ్మిరెడ్డి, బండ బుచ్చిరెడ్డి, పగడాల లక్ష్మారెడ్డి, గోలి రాజిరెడ్డి, బైరి మహిపాల్ రెడ్డి యాస పూలమ్మ అంతిరెడ్డి రమాదేవి సామ సరోజన, ఉపేంద్ర, మిరియాల సమ్మక్క, వాసం వినోద పాల్గొన్నారు.

పల్లెల్లో డాగ్‌స్కాడ్‌తో సోదాలు

డ్రగ్స్ దొరుకుతే కఠిన చర్యలు

సీఐ శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



డ్రగ్స్ లాంటి మత్తు పదా ర్థాలను ఇళ్లల్లో ఉంచుకున్న ట్లయితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని స్థానిక సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.శుక్రవారం మండలంలోని శంకరాజపల్లి గ్రామంలో ఎస్సై తాజుద్దీన్ శిక్షణ పొందిన స్నీపర్ డాగ్ స్కాడ్‌తో ఇంటింటా సోదాలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరికీ తగు సూచనలు సలహాలు ఇచ్చారు. డ్రగ్స్ వాడటం వల్ల ఆరోగ్యాలు చెడిపోవడం కుటుంబాలు విచ్ఛిన్నం కావడం సామాజిక సంబంధాలు పతనం కావడం ముఖ్యంగా డ్రగ్స్‌ను రవాణా చేసి సమయంలో దొరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి విషయాలను యువత గుర్తు పెట్టుకొని వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్సై తెలిపారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లాకు కడియం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కుయుక్తులతో దొంగ ఓట్లతో గెలిచిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సీనియర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు లేదని డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు లపై సమాధానమిచ్చారు. ఏ పార్టీలో ఉన్నా నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడే వ్యక్తి కడియం అని, తెలంగాణ వ్యతిరేక శక్తిగా ఎదిగిన పల్లా నేడు తెలంగాణ పట్ల నక్కజిత్తుల మాటలు చెప్పడం సబబు కాదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యా, వైద్యం, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధికి కృషి చేసిన నేత కడియం అని కొనియాడారు. పల్లాకు చెందిన మెడికల్ కాలేజ్, యూనివర్సిటీ స్థలాలు దళితుల నుంచి అక్రమంగా లాక్కున్నవి కాదా అని ప్రశ్నించారు. కెసిఆర్ తో తొత్తుగా మారి మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా నీతమ్ముడు పల్లా కృష్ణారెడ్డి పేరుతో న్యూట్రియేషన్ కిట్‌ను రూ.300 కోట్లలో 150 కోట్ల సంపాదించలేదా అని నిలదీశారు. అవినీతి,అక్రమాలకు,భూ కబ్జాలకు ఎదిగిన వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఏద్దేవా చేశారు. కేవలం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కొరకు ముఖ్యమంత్రిని ఒప్పించి మెప్పించి 800 కోట్లతో అభివద్ధి పనులకు జీఓ లు తెచ్చి పనులకు శంకుస్థాపనలు చేస్తే ఒక్క పైసా కూడా తేలేదు అనడంలోని ఉద్దేశం ఏమిటన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశ్ కుటుంబాన్ని పరామర్శ

జనగామ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మారబోయిన ప్రకాష్ యాదవ్ తాత మారబోయిన యాదగిరి ఇటీవలే మరణించగా శుక్రవారం డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి స్వగ్రామం గానుగపహాడ్ లో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కెర యాదగిరి, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, సంపత్, పత్తి ప్రకాష్, మేడ్డుల రాజు, రఘు, అరవింద్, శ్రీను, యాదగిరి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం రైతుల్లో భయం

- ఉరుములు మెరుపులతో రైతన్నల ఆందోళన
- ఈదురుగాలులకు నేలబారిన వరి పొలాలు

నవతెలంగాణ-పాలకుర్తి



అకాల వర్షం రైతుల్లో భయం మొదలైంది. ఆరు నెలల యాసంగి పంట ఒక్కరోజు వంటగా మారుతుందేమోనని భయభ్రాంతులకు గురవుతూ రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఉరుములు మెరుపులతో గాలులు వీస్తూ చిరుజల్లులు కురవడం రైతుల్లో ఆందోళన మొదలైంది. గాలులకు చేతికొచ్చిన వరి పంట నేలబారు కావడం తో రైతుల్లో నిరాశే మిగులుతుంది. ప్రకతి కన్నెర్ర చేయడంతో ఎప్పుడూ ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజుల్లో వరి పంట చేతుకొస్తుంది అనుకునే రైతులకు నిరాశే కలుగుతుంది. ఆకాశంలో మబ్బులను చూసి గుండెలుబాదుకుంటున్న రైతన్నకు ప్రకతి ఎప్పుడు ఏం చేస్తుందోనని ఆందోళన చెందుతున్నాడు. మబ్బులను చూసిన రైతన్న బలమైన ఈదురుగాలులు లేకపోవడం, వడగండ్లు కురువకపోవడం, చిరుజల్లు కురవడంతో ఊపిరి పీల్చుకున్నాడు. వేలరూపాయల పెట్టుబడులు ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటడంతో చాలీచాలని సాగునీరు అందడం రైతులకు నిరాశే మిగిల్చింది.

ఉన్నకొద్ది పంట చేతికందే సమయంలో మబ్బులు, ఉరుములు ఆందోళనను కలిగిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. చిరుజల్లులతో మొక్కజొన్న పంట సైతం నష్టాన్ని మిగిల్చుందని రైతులు ఆవేదన చెందారు. యాసంగి పంట చేతికొచ్చే వరకు నమ్మకం ఉండదని రైతులు వాపోవుతున్నారు.

ఈవీఎం గోదాం పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా సమీకత కార్యాలయాల భవన సముదాయంలో ఉన్న ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేసిన నాగపురి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లార. వెంటనే మంత్రి స్పందించి రూ. 2.50లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఎల్ఓసి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగపురి కిరణ్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, కరుణాకర్ రెడ్డి, కొన్నే మహేందర్ రెడ్డి, రాజిరెడ్డి, లింగాల రాజేందర్ రెడ్డి, ఉదయ్ లు పాల్గొన్నారు.

సినీ దర్శకుడిని సన్మానించిన ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లో ఉమ్మడి కుటుంబాలను ఐక్యం చేసేందుకు దోహదపడిన బలగం సినీ దర్శకుడు, నటుడు వేణును కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ బలగం సినిమా గ్రామీణ ప్రాంత ప్రజల ఆధార అభిమానాలను చూరగొందని తెలిపారు. బలగం సినిమా తరహాలో రాజకీయ ప్రక్షాళనపట్ల, ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి సంక్షేమం పట్ల రూపొందించాలని సూచించారు. ఝాన్సీ రెడ్డికి వేణు కృతజ్ఞతలు తెలిపారు. బలగం సినిమా దర్శకుడు, నటుడు పాలకుర్తిని సందర్శించడంతో రాజీవ్ చౌరస్తాలో సందడిగా మారింది. అభిమానులు వేణును చూసేందుకు తండోపతండాలుగా తరలివచ్చారు.

ఎర్రగొల్లపహాడ్‌లో సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిర్ర సత్యనారాయణ రెడ్డి, డీలరు పాలమాకుల విజయ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ



ఆర్టీసి డిపో పరిధిలో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి సుంచు విజేందర్ కోరారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జనగామ డిపో మేనేజర్ ఎస్.స్వాతికి సూపర్ లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ డిపో బస్టాండ్ ఆవరణలో పనిచేస్తున్న స్వీపర్లు, మెకానికులు వివిధ కేటగిరీల వారిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని వారు కోరారు. స్వీపర్లకు యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు, సబ్బులు, నూనెలు, గ్లౌజులు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈఎస్ఐ కార్డు, భోజనం విరామం సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి విశ్రాంతి గది ఇవ్వాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో డిపో పరిస్థితిలో పని చేసే స్వీపర్లు, కార్మికులు కమల, రేణుక, శోభ, స్వప్న, స్వరూప, సువార్త, కోమల, లక్ష్మి, రేణుక, శోభ తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలి

- రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తి
- పేదలతో కలిసి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల భోజనం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ దశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కిలో బియ్యానికి రూ. 40కి పైగా వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ నెల 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం భద్రాచలం రానున్నారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ మేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని, దీనికి కషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా విస్తత ప్రచారం కల్పించాలన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

ఈ వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లాలో మొత్తం (335) రేషన్ దుకాణాలు ఉన్నాయని, మొత్తం (1,61,264) ఆహార భద్రత కార్డులు ఉండగా, (4,95,294) మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం రవాణాను, నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హతీరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అహంకారంతో మాట్లాడుతున్న పల్లా : ఎమ్మెల్యే కడియం

- నియోజక వర్గ అభివృద్ధే ఎజెండా
- బీఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించిందే 'పల్లా'

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కేసీఆర్ చుట్టూతా కుక్కలా తిరిగిన పల్లా అధికారాన్ని, కేసీఆర్ ను అడ్డంపెట్టుకొని అక్రమంగా వందల కోట్ల ఆస్తులు సంపాదించి అహంకారంతో, పైసల బలుపుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడన తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. చిల్పూర్ మండలం చిన్నపెండ్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిపాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గాభివద్ధికి రూ. 800కోట్ల నిధులు మంజూరీ జీవోలను ప్రజల ముందుంచానని అన్నారు. నియోజకవర్గ చరిత్రలో స్వయంగా సీఎం చేతుల మీదుగా అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయించినట్లు పేర్కొన్నారు. అభివద్ధిలో తాను చెప్పిన మాటలు అబద్ధమని నిరూపిస్తే ప్రజలకు క్షమాపణ చెబుతానని, నిజమని తెలితే నువ్వు క్షమాపణ నువ్వు చెబుతావాని పల్లాకు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టిచ్చిందే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ కే కర్రు కాల్చి వాత పెట్టారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో వచ్చిన మెజారిటీనే నిదర్శనమని తెలిపారు. అహంకారం తగ్గించుకొని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. కేవలం కాంగ్రెస్ పార్టీపైన, ప్రభుత్వ పథకాలపైన విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై మాట్లాడే అర్హత, స్థాయి పల్లా రాజేశ్వర్ రెడ్డికి లేవని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు తల ఎక్కడ ఉందో... తోక ఎక్కడ ఉందో తెలియని వాళ్ళు కూడా దేవాదుల తెచ్చిందే నేనట్టుగా మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా దేవాదులకు రూపకల్పన చేశానని, ఆనాడు దేవాదుల దేవుని వల్ల సాధ్యపడదని పిండ ప్రధానాలు కూడా చేశారని గుర్తు చేశారు. దేవాదుల నియోజక వర్గానికే వరప్రధాయిని అయిందని పేర్కొన్నారు. 15ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గాన్ని ఏనాడూ పట్టించుకోనోళ్ళ తీరు విడ్డూరమన్నారు. నియోజకవర్గ అభివద్ధియే.. తన ఎజెండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీద సురేష్, బొమ్మిశెట్టి బాలరాజు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, రంగు రమేష్, ఇల్లందుల విజయ్, గడ్డమీది వెంకటస్వామి, తాల్లపల్లి సమ్మయ్య, తాళ్లపెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో కదిలిన అధికారులు... స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరగడంతో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి స్పందించారు. ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం పోలీస్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. నెల రోజుల్లో రాజీవ్ చౌరస్తాలో మూడు భారీ ప్రమాదాలు జరగడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించారు. పాలకుర్తి చౌరస్తాలో నిత్యం ప్రమాదాలు జరగడంతో ప్రాణ నష్టం వాటిల్లకుండా, ప్రయాణికుల రద్దీని నివారించేందుకు బస్టాండును పునరుద్ధరించామని అసెంబ్లీలో ఎమ్మెల్యే ఎస్ఎస్సి రెడ్డి ప్రకటించారు. రాజీవ్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సును లారీఢీకొట్టడం, ఇతర వాహనాలు ఢీకొనడంతో పాటు గత మూడు రోజుల క్రితం సిమెంటు లోడుతో వస్తున్న లారీ స్టీల్ లోడుతో వెళుతున్న మరోలారిని ఢీకొట్టడంతో పెను ప్రమాదం తప్పింది. ఇలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. రాజీవ్ చౌరస్తాలో ప్రమాదాలను నివారించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించి పరిశీలించిన విషయం తెలిసిందే. ప్రమాదాలను నివారించాలని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పోలీస్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించడంతో యుద్ధప్రాతిపదికన రాజీవ్ చౌరస్తా నాలుగు వైపులా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం రోడ్లను వెడల్పు చేయడంతో వాహనాల వేగం మరింత పెరిగింది. ప్రమాదాలను నివారించేందుకు గతంలోనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించారు. ప్రమాదాలు జరిగిన తరువాతనే అధికారులు స్పందించారని పలువురు చర్చించుకుంటున్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలోని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి, పాలకుర్తి చివర స్థానం మరింత వెడల్పు చేసి ఉంటే ప్రమాదాలు జరిగేవి కావని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి రాజీవ్ చౌరస్తా లో ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టి, ఫుట్పార్తులపై వ్యాపారాలను తొలగించే విధంగా నివారణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రమాదాలను నివారించాలని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆదేశాలు జారీ చేయడంతో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, మేకల లింగారెడ్డిల పర్యవేక్షణలో ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, నాయకులు పెనుగొండ రమేష్ లతోపాటు స్థానికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమానికి పదివేల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో రాజీ లేని పోరాటం చేసిన ఉద్యమకారుల సంక్షేమానికి పదివేల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఉద్యమకా రుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం పాలకుర్తికి చేరుకోవడంతో బస్సు యాత్రకు ఉద్యమకారులు బాణాసంచాకాల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాలకుర్తి రాజీవ్‌చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుగూరి యాకయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్‌గౌడ్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ నందగిరి రజనీకాంత్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల కోసం ప్రకటించిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలాన్ని కేటా యించి ఇంటిని నిర్మించి ఇవ్వాలని అన్నారు. ప్రతి ఉద్యమకారుడికి నెలకు 25వేల పెన్షన్ను అందజేయాలని కోరారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కన్వీనర్ సంఘీ వెంకన్న యాదవ్, నియోజకవర్గం కో కన్వీనర్ మాటూరి యాకయ్య గౌడ్, మండల అధ్యక్షుడు అనుముల అంజీరావు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాములు నాయక్, నాయకులు పన్నీరు యాకన్న, యతిపతి శ్రీకాంత్, నారగోని ఎల్లయ్య, మార్కండేయ, దండయ్య తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న బైపాస్-రోడ్‌లో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు మేలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తిరాజు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జనగామ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ సోమవారం 7 వ తేదిన బాణాపురం దీక్ష శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిర్వహించు మహాధర్నాను జయప్రదం చేయాలనిఆయన కోరారు. గత 68 రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు నష్టం చేయవద్దని విమర్శించారు. సుమారు 10వేల మందికి ఉపయోగపడే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరైనది కాదన్నారు.ఇప్పటికే అధికారుల దష్టికి ఈ విషయం తీసుకపోవడంతో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం కూడా కోరడం జరిగిందన్నారు. అదే సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కషి చేయాలని కోరడం జరిగింది అన్నారు.

అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడం వలన మూడో విడత, మొదటి రెండు ఇందిరమ్మ కాలనీలకు, ఎసిరెడ్డి నగర్ మూడో విడత ఇందిరమ్మ కాలనీ, ఎల్లంల, సిద్ధంకి, చౌదరి పెల్లి, పెద్ద రామ చర్ల, పోచన్నపేట, శ్రీనివాసపురం, గుండ్లగూడెం వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు జరుగుతాయని చెప్పిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. అందుకే ఈ ప్రాంత ప్రజలందరిని సమీకరించి ఈనెల 7న పాదయాత్ర కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు దిగివచ్చి స్పష్టమైన ప్రకటన చేయకుంటే ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచు వి జేందర్, జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్,పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి,మంగ బీరయ్య,నాయకులు గుండె మల్లేష్, గాడి శివ, ధరావత్ మహేందర్, భూనాద్రి వెంకటేష్, ఎర్ర రజిత, కమల,బూడిది సంపత్, పసలాదిహరీష్,రాజు, సుధాకర్, అంజమ్మ బాలస్వామి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ

- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివద్ధి సంఘం లిమిటెడ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. మాధవిలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు ఎస్సీ కులానికి చెందిన వారై ఉండాలని, ఆధార్ రేషన్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని, జూలై 1 వరకు 21-55 వయసు కలిగి ఉండాలని, వ్యవసాయ-వ్యవసాయ ఆధారిత పథకం కోసం 21-60 ఏళ్ల వయసు కలిగి ఉండాలని, లబ్ధిదారుని వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1,50,000లు పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని, గత ఐదు సంవత్సరాల్లో లబ్ధిదారులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి లబ్ధి పొంది ఉండొద్దని, మీసేవ ద్వారా జారీ చేసిన కులం, ఆదాయం సర్టిఫికెట్ ఉండాలని, వాహనాల కోసం దరఖాస్తు చేసే లబ్ధిదారులు లైసెన్స్ కలిగి ఉండాలని, వికలాంగులుసదరం సర్టిఫికెట్ను సమర్పించాలని, దరఖాస్తులను ఆన్లైన్లో, ఆఫ్లైన్లో సమర్పించవచ్చని, జతపరిచిన డాక్యుమెంట్లతో కూడిన దరఖాస్తును మున్సిపల్ కార్యాలయాల్లో కానీ మండల కార్యాలయంలో ఈనెల 14లోపు సమర్పించాలని కోరారు. జనగామ జిల్లాకు మొత్తం 3005 యూనిట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

స్వయం ఉపాధి సెక్టర్‌లో రూ.1లక్షకు సంబంధించి 832 యూనిట్లు లబ్ధిదారునికి 90 శాతం సబ్సిడీ 10శాతం బ్యాంకు లోన్ ఉంటుందని, రూ.2లక్షలకు సంబంధించి 644 యూనిట్లు లబ్ధిదారునికి 80శాతం సబ్సిడీ, 20శాతం లోన్, రూ.3 లక్షలకు సంబంధించి 409 యూనిట్లకు లబ్ధిదారునికి 70శాతం సబ్సిడీ 30శాతంలోన్, రూ.4లక్షలకు సంబంధించి 339 యూనిట్లకు లబ్ధిదారునికి 70శాతం సబ్సిడీ 30శాతం రుణం ఉంటుందని వివరించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టికల్చర్, సెరికల్చర్ సెక్టార్ లో రూ.2 నుండి రూ.4 లక్షల వరకు 199యూనిట్లకు లబ్ధిదారులకు 70 శాతం సబ్సిడీ 30శాతం రుణం, మైనర్ ఇరిగేషన్ - విద్యుదీకరణ సెక్టార్ లో బోర్వెల్ పంప్‌సెట్‌తో 47 యూనిట్లకు రూ.1.20 లక్షలు 100శాతం సబ్సిడీ, ఓఆర్‌సి లైన్ లేయింగ్ చార్జెస్ 35 యూనిట్లకు రూ.1.20 లక్షలు 100శాతం సబ్సిడీ, సోలార్ పంప్ సెట్స్, సోలార్ ప్యానల్స్ బోర్ వెల్స్ కోసం రూ.3 లక్షలకు సంబంధించి 2 యూనిట్లు 100శాతం సబ్సిడీ ఉంటుందని ఈడి తెలిపారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-జనగామ



ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. శుక్రవారం, జిల్లా కేంద్రంలోని పురపాలిక కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణపై ఆకస్మిక తనిఖీచేసి, సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలించాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు ముందుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సంబంధిత భూములను గుర్తించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మహిళలు స్వయం ఉపాధితో రాణించాలని ఏపీఎం కుమారస్వామి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని శివునిపల్లిలో అనిత ఎంటర్ ప్రైజెస్ నందు మహిళా సంఘాల ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. గృహిణి అయిన ప్రతీ మహిళ స్వయం ఉపాధి కోసం శిక్షణ తీసుకొని ఉపాధి పొందేస్థాయి నుంచి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అన్ని గ్రామాల వీఓఏలు వారి గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు ఇంటి వద్దనే ఉంటూ వెల్ వెట్ పెన్సిల్లు, ఒత్తులు తయారీ తో ఆర్థికంగా బలపడవచ్చని అన్నారు.

ఈకార్యక్రమంలో సీసీలు కుమార్, యాదగిరి, రజిని, ఉమారాణి, రమ్య, శివునిపల్లి నవయుగ మహిళా మండలి వీఓఏ వసంత, గాంధ్ల మహేందర్, మేకల రామచంద్ర, ఇర్రి కవిత, బేతి మంజుల, వీఓఏలు పాల్గొన్నారు.

తడిసిన పంటల పరిశీలన



నవతెలంగాణ-బయ్యారం:
మండలంలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సంగ్యాతండా గ్రామంలో రాత్రి కురిసిన వర్షాలకు తడిసిన మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి బి.రాంజీ నాయక్, ఆర్ఐ నారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు తమ మొక్కజొన్న పంటను ఎత్తైన ప్రదేశంలో అరపోసుకోవాలని సూచించారు. రాబోయే రెండు రోజులు రైతులు మొక్కజొన్న, మిర్చి, పంటలను జాగ్రత్తగా ఎత్తైన ప్రదేశంలో పోసుకొని టార్పాలిన్‌లు కప్పుకొని ఉండాలని, తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

● ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కొలిపాక వీరేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్
ఈనెల 25, 26, 27వ తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ అన్నారు. శుక్రవారం ఈసందర్భంగా కురవి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ కురివి మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో వచ్చే విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు అండగా నిలబడుతుందన్నారు. . అలాగే భగత్ సింగ్ వర్ధంతి జయంతి కార్యక్రమాల సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యం సేవలందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల నాయకులు జక్కుల గణేష్, మహేష్, వినోద్, ప్రవీణ్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



క్రమశిక్షణ పాటిస్తూ భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి

● ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:
పాఠశాల స్థాయి నుంచి క్రమశిక్షణ పాటిస్తూ భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఆకాంక్షించారు. స్థానికశ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఐఎన్‌టీఎస్ఓకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. నేషనల్ టాలెంట్ టెస్ట్ ఒలంపియాడ్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన బహుమతి ప్రధానం చేశారు. ఈ పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచిన మూడవ తరగతి విద్యార్థిని ఎ.లాస్య ఫిరోజ్ ఖాన్, అద్వైత, రోషిత, విక్రమ్‌లకు గోల్డ్ మెడల్ సర్టిఫికెట్లు అందజేశారు. లాస్యకు ల్యాప్‌టాప్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. తొమ్మిదవ తరగతిలో అత్యున్నత ప్రదర్శన కనపరిచిన అల్లం వైష్ణవి, వచన పల్లి చేత్రాలకు గోల్డ్ మెడల్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపిస్తే అది తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్లకు అలవాటు పడిన విద్యార్థులు భవిష్యత్తులో బెట్టింగులకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. తను కూడా విద్యార్థి దశలో ఇలాంటి పరీక్షల్లో రూ.12,000 స్కాలర్‌షిప్‌ను పొందిన విషయాన్ని గుర్తు చేశారు. తన విద్యార్థి జీవితాన్ని నెమరు వేసుకున్నారు. పోటీ పరీక్షలకు వంద మంది విద్యార్థులు హాజరైతే 85 మంది విద్యార్థులు విజయం సాధించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ కోలా రామదాసు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ భరత్‌చంద్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి అల్లం నాగేశ్వర్‌రావు, డి.సుధాకర్, కోమల వెంకట్‌రెడ్డి, రాజేష్‌కుమార్, సుమన్, అర్చన, మౌనిక నూర్జహాన్, శ్రావణి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి సభలను విజయవంతం చేయాలి: కేవీపీఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్
ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి సభలను విజయవంతం చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీపిరి యాకయ్య దుడ్డెల రామ్మూర్తి కోరారు శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని గుండ్లకుంట, హనుమంతరావు నగర్ కాలనీలో కేవీపీఎస్ టౌన్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తిలు పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 5న బాబు జగజీవన్‌రావు జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సభలను కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో గ్రామ గ్రామాన నిర్వహించాలని జిల్లా కమిటీ నిర్ణయించినట్లు వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కుల వివక్షత వ్యతిరేక పోరాట రూపాలపై కేవీపీఎస్ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. . ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మచ్చ వెంకన్న సూర్ణపు ముత్తయ్య, పూల సురేష్, జల్లె సతీష్ కందులి రాంబాబు, పాక నాగార్జున, దుడ్డెల యుగంధర్ బొల్లంపల్లి సురేష్, వంకాయల చంటి, గార్లపాటి వివేక్, పూల ఉపేందర్, మాదాసు రాజు, తప్పెట్ల యాకన్న, శేషం చిన్ని, వేమూరి సర్వ, తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనిమియాను పారదోలండి

● జాతీయ ఎస్టీ కమిషన్ జాటోతు హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



సికిల్ సెల్ అనిమియాను సమాజం నుండి పారదోలుటకు క్షేత్ర స్థాయిలో పని చేసే ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో సికిల్‌సెల్ అనిమియా వ్యాధి పైన ఇప్పటి వరకు 1,56,925 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించి అందులో 12 మందికి ఈ వ్యాధి నిర్ధారణ జరిగిందని, ఈ వ్యాధికి సరిగా చికిత్స తీసుకుంటే వచ్చే తరానికి ఈవ్యాధి రాకుండా కాపాడవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీర మంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారంలో మార్పు చెందుతాయని, ఈ సికిల్‌సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను, ఒకటి మాములుగాను, ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు వీళ్లకి మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతులిద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్‌డీవో కృష్ణవేణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, స్థానిక తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, డాక్టర్ మౌనిక, డిప్యూటీ మాస్ మీడియా కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, పీడీఎంలు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి..

● సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో
పభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ
రాజకీయ పార్టీలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలోనే ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ పరిధిలో మరిపెడ, మండలంలోని తాళ్ల ఉకల్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలలో రామచంద్రునాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల బడుగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పేదలందరికీ సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రామచంద్రునాయక్ స్పష్టం చేశారు. మెజార్టీ మహిళ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అంతేగాక ప్రభుత్వం వచ్చిన సంవత్సరంనర కాలంలో 58 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కు ఉందన్నారు. ప్రజలు ఆదరించి నాకు 53000 ఓట్ల మెజార్టీతో గెలిపించాలని, మీ అందరి యొక్క సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే రూ. 1.50 కోట్ల అభివృద్ధి పనులను చేసినట్లు తెలిపారు.



● పంచాయతీ కార్యదర్శిపై సీరియస్..!

మరిపెడ మండలంలోని తాళ్ల ఉకల్ గ్రామంలో సమస్యలు తిష్ట వేశాయని ప్రజలు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త సేకరించడం లేదని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ గ్రామంలో తిరగటం లేదని ప్రజలు ఎమ్మెల్యేకు నేరుగా ఫిర్యాదు చేశారు. అంతేగాక వీధిలైట్లు వెలగడం లేదని, ఎన్నిసార్లు చెప్పినా కార్యదర్శి పట్టించుకోవడంలేదని, పైపులైను సక్రమంగా లేక మంచినీటి సరఫరా కావడం లేదని దీంతో కొన్ని బజార్లకు తాగునీరు అందడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిఎడల చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శిని ఎమ్మెల్యే ఆదేశించారు.

● అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

జిల్లాలో అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, గత ఎన్నికల్లో రూ.18 వేలు కనీస వేతనం ఇస్తామని ప్రకటిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ తాళ్ల ఉకల్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ కొంపెల్లి రాజేశ్వరి ఎమ్మెల్యేకు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. దీనిపై స్పందించిన రామచంద్రునాయక్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై మంత్రి సీతక్కతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్కే.తాజోద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలుమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, నూకల అభినవరెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోతు రామ్‌లాల్, ఎస్కే.అఫ్జల్, కొండం దశరథ, బాష్పంగు రవి కాంత్, నర్సిరెడ్డి, కృష్ణమూర్తి, అప్సర్, బోర గంగయ్య, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్, జాటోతు సురేష్, తదితరులు ఉన్నారు.

అధికారులు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పని చేయాలి



● ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివద్ధి చేపట్టాలి
● జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్
అధికారులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలని, విద్యా, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగవంతం చేపటాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీకమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్‌లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, తాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మాపేట గ్రామంలో 30 మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కట్టలు తెగిపోయాయని వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు మారినా ప్రభుత్వ పరంగా, శాఖల పరంగా జరిగే పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అందుకు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి వరకు పూర్తి స్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు దాతల ద్వారా గ్రామాలభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు. ఈసమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూర్, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డీసీవో వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్‌కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఎ.రవీందర్‌రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

● మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూర్
ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎంఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండీ. అమీర్, తొర్రూర్ మండల అధ్యక్షుడు కళ్యాణి ఆకాష్‌లు అన్నారు. ఈసం దర్భంగా శుక్రవారం తొర్రూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తుందన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ సంఘం భగత్ సింగ్ వర్ధంతి, జయంతి సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తుందన్నారు. నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఎటువంటి నినాదాలు చేయకూడదని, ర్యాలీ నిర్వహించకూడదని ఇచ్చిన సర్క్యులర్ వెనుకకి తీసుకోవాలని, హెచ్‌సీయూ 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని, నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల ఉపాధ్యక్షుడు మహేష్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రేగడి తరలించకుండా ఆపండి

● తహసీల్దార్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-తొర్రూర్
మండలంలోని గ్రామాలలో రేగడి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నాంచారి మడూరు గ్రామ రైతులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ చెరువులలో అక్రమంగా రేగడి మట్టి తరలిస్తున్నారని, వద్దని రైతులు అడ్డం తిరిగితే దౌర్జన్యం చేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని రేగడి మట్టి తరలించకుండా కాపాడాలని రైతులు తహసీల్దార్‌ను కోరారు.

అకాల వర్షంతో.. అపార నష్టం..!






● నీట మునిగిన మొక్కజొన్న, మిర్చి పంటలు
● తీవ్రంగా నష్టపోయిన రైతన్నలు
● అకాల వర్షంతో కన్నీరు మున్నీరు

నవతెలంగాణ-బయ్యారం:
మండలంలో కురిసిన అకాల వర్షం రైతన్నలను నట్టేట ముంచింది. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న, మిర్చి పంటలు కల్లాల్లో నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లింది. అకాల వర్షంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అష్టకష్టాలు పడి ఆరుగాలం శ్రమించి కాపాడుకున్న పంటలు వడగళ్ల వానతో రైతన్నకు కడగండ్లు మిగిల్చాయి. అకాల వర్షాలకు మొక్కజొన్న ధాన్యం తడిసి ముద్దయింది. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. గురువారం రాత్రి కురిసిన అకాల వానతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయారు. అకాలంగా కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో వర్షం రావడంతో రైతన్నలు కల్లాల్లో ఆరబెట్టిన పంట నీట మునిగి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వానతో నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు సర్వే నిర్వహించారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అధికారులు తెలిపారు. మండలంలో పలుచోట్ల ఆరబెట్టిన పంటలు తడిసిపోయాయి. మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ సంగ్యాతండా గ్రామానికి చెందిన సుమారు 15 మంది రైతులు ఒకే చోట ఆరబెట్టిన 35 ఎకరాల మొక్కజొన్న పంట లోతట్టు ప్రాంతంలో ఆరబెట్టడం వల్ల నీట మునిగింది. అకాలంగా వర్షం రావడంతో లోతట్టు ప్రాంతం నుంచి నీరు బయటకు వెళ్ళకపోవడంతో రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు అజ్మీర కిషన్, ఇస్లావత్ శ్రీనివాస్, కసనబోయిన మాధవి, ఇస్లావత్ బాలు, అజ్మీర వశ్య, మాలోత్ భిక్షం, అజ్మీర సర్వణ్, ఇస్లావత్ బాలు, ఇస్లావత్ సక్రాం, ధారావత్ శాంతిలకు చెందిన మొక్కజొన్న మిర్చి పంటలు తడిసి తీవ్రంగా నష్టపోయారు. పెట్టిన పెట్టుబడి అంతా నీటిపాలైందని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. పంట చేతికి అంది వచ్చిన సమయంలో వర్షంతో మొక్కజొన్న నీట మునిగి తీవ్రంగా నష్టపోయాం. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాం.

- మాధవి, రైతు

తీవ్రంగా నష్టపోయాం



అకాల వర్షంతో చేతికి అంది వచ్చిన మిర్చి పంట నీట మునిగింది. పెట్టిన పెట్టుబడులు కూడా రాని దుస్థితి ఏర్పడింది. అకాల వర్షంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాం.

- కృష్ణ, మిర్చి రైతు

నష్టపరిహారం అందించాలి



నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. అకాల వర్షంతో చేతికి అంది వచ్చిన పంట నీటిపాలై తీవ్రంగా నష్టపోయాం.

- శ్రీనివాస్, రైతు

బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు తరలిరావాలి

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర:
ఈ నెల 27న హన్మకొండ లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మతో కలిసి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు వేముల రఘు, ధరావత్ .రాజేందర్, వెంకటరామయ్య జాటోతు వెంకన్న, పూర్ణచందర్, నిమ్మల విజయ శ్రీనివాస్, చిలుక భిక్షపతి, గంగాధర్, వీరన్న శ్రీను, మొర్రిగాడుదుల శ్రీనివాస్, ఎండీ, షర్ఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో కరుణకు డాక్టరేట్ ప్రధానం



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్
ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి కామ గాని కరుణ డాక్టరేట్ సాధించారు. మండలంలోని కం రాయపాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు కామగాని సోమయ్య చిన్న కూతురు కరుణ చిన్నప్పటినుండి చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ పొందడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే కుమారుడు కామగాని శ్యామ్‌కుమార్‌గౌడ్ పోలీస్ ఉద్యోగం సాధించి ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు గ్రామస్తులు వీరి ప్రతిభను చూసి బౌరా అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సీనియర్ జర్నలిస్టు లచ్చన్నకు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టు కాట్రేవుల లచ్చయ్యయాదవ్ అనారోగ్యంతో బాధ పడుతుండగా శుక్రవారం రాత్రి రాపల్లి కోట గ్రామంలో రాష్ట్ర బిజెపి నాయకులు చల్లా నారాయణరెడ్డి, చందుపట్ల సునీల్‌రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బిజెపి జిల్లా నాయకులు ఆకుల శ్రీధర్, దుర్గం తిరుపతి, మహాదేవపూర్ మండల అధ్యక్షులు రామ్ శెట్టి మనోజ్, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్యయాదవ్, మాజీ ఉప సర్పంచ్ బిజెపి నాయకులు బట్టి శ్రీశైలంయాదవ్, కాటారం నాయకులు సంపత్, పూర్ణచందర్, గ్రామ నాయకులు బల్ల అశోక్ అట్టెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీపై బీజేపీ చౌకబారు రాజకీయాలు తగవు

ములుగు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీపై బీజేపీ చౌకబారు రాజకీయాలు చేయడం మానుకోవాలని ములుగు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు అన్నారు. శుక్రవారం ములుగు మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుక్కల నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇటీవలే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించిందనీ సన్న బియ్యం పంపిణీ విషయంలో కొందరు అవగాహన లేని బీజేపీ నాయకులు లేనిపోని తప్పుడు ప్రచారాలు చేయడం మొదలు పెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజు,ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్‌చారి,తదితరులు పాల్గొన్నారు.



యువ వికాసం హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, విక్రయించొద్దని లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తుదారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి హెల్ప్‌డెస్క్‌ల ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి, బిసి మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సునీత, శైలజ, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



చల్వాయి అంగన్వాడి-2 సెంటర్‌లో శ్రీమంతం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి అంగన్వాడి సెంటర్-2లో శుక్రవారం శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సూపర్వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ శ్రీమంతాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ పౌష్టికాహారం నిరంతరం ఆరోగ్య పరిరక్షణ దృష్టి పెట్టి వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో అన్వాడీ టీచర్ అరుంధతి మరియు గర్భిణీ స్త్రీలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మండలంలోని చల్పాక గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన తాటి సమ్మయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడు సమ్మయ్యతో కలిసి పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. మృతుడికి భార్య నలుగురు కూతుర్లు ఉన్నారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో పోడం సమ్మయ్య పోడం ప్రసాద్ చింత లక్ష్మయ్య పోశయ్య నాగరాజు నరేష్ పాల్గొన్నారు.



జాతీయ గుర్తింపు రావడం పట్ల సంబరాలు

నవతెలంగాణ-మహదేవపూర్

బ్రాహ్మణపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు జాతీయ నాణ్యత ఆరోగ్య ప్రమాణల సర్టిఫికెట్ గుర్తింపు సందర్భంగా విజయోత్సం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బ్రాహ్మణపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ ఆరోగ్య వ్యవస్థలవనరుల కేంద్రం, జాతీయ హెల్త్ మిషన్ మినిస్ట్రీ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవెర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు జాతీయ నాణ్యత ప్రమాణాల సేరిఫికేట్ 89.98శాతంతో గుర్తింపు ఇచ్చిన సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం లోమెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత వైద్యసిబ్బందితో కలిసి కేక్‌కట్ చేసి విజయోత్సం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ హరిణి, రమ్య పిహెచ్ఎన్ నీరజ, హెచ్ వి సమ్ము, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, స్టాఫ్ నర్స్ కీర్తి, స్వరూప, డి ఈ ఓ వెంకటేష్, ఏఎన్‌యంలు, ఆశ వర్కర్స్, కంటిజెంట్ వర్కర్ మాక్బుల్ పాల్గొన్నారు.

శ్రీసాయివాణి విద్యానికేథన్ వార్షికోత్సవం

పలువురిని అలరించిన చిన్నారుల నత్యాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని శ్రీవాణి విద్యానికేథన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 35వ వార్షికోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ విరమనేని సంపత్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నత్యాలు పలువురిని ఆకర్షించాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ట్రస్మా సభ్యులు మాట్లాడాంప విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలని సూచించారు.ప్రాథమిక చదువులే భవిష్యత్ కు మూలమన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచడమే లక్ష్యం

రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు

అంబేద్కర్, గాంధీ, పూలే వంటి గొప్పవాళ్ల ఆలోచనలతో కూడిన గ్రంథం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

జగ్గయ్యపేటలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

దమ్మన్నపేటలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డెస్క్

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్‌గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామ ముఖ ద్వారం నుండి పెద్ద బస్టాండ్ సెంటర్ వరకు పాదయాత్రగా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్‌షా అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని విమర్శించారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర అనంతరం రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని పెద్దమ్మ తల్లిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజి కిష్టయ్య, ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయిని సంపత్‌రావు, పిఏసిఎస్ చైర్మన్



విజ్ఞన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పున్నం రవి, దుగ్యాల రాజేశ్వరరావు, పొనుగోటి బ్రహ్మం, మట్కా సంతోష్, లెంకలపల్లి రవి, మేకల బిక్షపతి, పత్తి తిరుపతి పాల్గొన్నారు.

మల్హర్‌రావు(కాటారం) : కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యదితిగా భూపాలపల్లి డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి హాజరై పాదయాత్ర నిర్వహించారు.గ్రామ వీధుల్లో తిరుగుతూ-జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం, మాజీ ఎంపిపి రవి,మాజీ ఎంపిటిసి మహేశ్వరి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్,మండల యూత్ అధ్యక్షులు మహేష్‌గౌడ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మండల ఇంచార్జీ చోటేమియా, రమేష్‌రెడ్డి, కొట్టే ప్రభాకర్, కామిడి వెంకటరెడ్డి, చీమల రాజు, ప్రభుదాస్, చిరంజీవి, వినోద్, రాజేష్ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : రాజ్యాంగ పరిరక్షణ కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ప్రారంభించినట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య తెలిపారు. మండలంలోని కొండంపేట గ్రామంలో జెండా ఊపి జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితులుగా మాజీ ఎంపీపి చింతలపల్లి మలహల్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. మహాత్మాగాంధీ,అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ఎస్టీసెల్ జిల్లా కార్యదర్శి సవేందర్, బూత్ అధ్యక్షులు రాజేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు సంతోష్, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

డెస్క్ : మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగాప్రజా సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వివరిస్తూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హామీలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. వెలిశాల గ్రామం నుండి పంగిడిపల్లి గ్రామం వరకు పంగిడిపల్లి నుండి ఆశిరెడ్డిపల్లె గ్రామం వరకు కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండాను మోస్తూ పాదయాత్రగా కదిలి పదుల సంఖ్యలో జనాభాను కలుపుకొని ప్రజలకు న్యాయం చేసే ప్రభుత్వం కాంగ్రెస్ అని చెప్పారు. అనంతరం మహాత్మాగాంధీ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, శాస్త్రాల కిరణ్, కత్తి సంపత్, మాజీ ఎంపీటీసీ గంధం సారయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కోసన మహేందర్‌రెడ్డి, సతీష్‌రావు, ప్రవీణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహముత్తారం మండలం నర్సింగాపూర్, మీనాజీపేట్, గండి కామారం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహా ముత్తారం మండల ఇన్చార్జి పిప్పల రాజేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీసెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గణపురం : జై బాపు,జై భీం,జై సంవిధాన్‌లో భాగంగా మండలంలోని గాంధీనగర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,రాజ్యాంగ పీటికలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్, కార్యక్రమ మండల ఇన్చార్జి పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీపీ కాటారం) భూపాలపల్లిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేంపటి భువన సుందర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ, అణగారిన వర్గాల హక్కులు కాలరాస్తున బీజేపీ వైఖరి నశించాలని నినదించారు. గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోతరాజు సురేష్, గాంధీనగర్ గ్రామ మాజీ తాజా సర్పంచ్ మాదం మమత సుధాకర్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు మేడిపల్లి రాజు, కర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి కుమారస్వామి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ-ములుగు

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కళాశాల సోషల్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలకు శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అధ్యక్షత వహిస్తూ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ జగ్జీవన్ రామ్ గొప్ప రాజనీతిజ్ఞుడు, స్వాతంత్ర సమరయోధుడు, ఆర్థిక రంగ నిపుణుడు, కార్మిక సంస్కరణలకు ఆద్యుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కోరుకుంటూ వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. కళాశాల ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు డి రాధిక మాట్లాడుతూ భారతదేశంలో జగ్జీవన్ రావ్ ఆహార వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడే హరిత విప్లవానికి అంకురార్పణ జరిగినట్లు తెలుపుతూ దాని పర్యవసరమే అనేక రంగాల్లో భారతదేశం స్వావలంబన సాధించిందని వివరించారు. రాజనీతి శాస్త్ర విభాగధిపతి పి ఉదయశ్రీ మాట్లాడుతూ 30 ఏండ్లు కేంద్ర మంత్రిగా దేశానికి సేవలు అందించిన వ్యక్తిని అని కొనియాడారు. చరిత్ర విభాగాధిపతి ఆర్ తేజోలత మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గాంధీజీ



అనుచరునిగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్న గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, న్యాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ జె సోమన్నలు ప్రసంగించారు. కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ పి విజేత స్వాగత వచనాలు తెలుపగా గణిత అధ్యాపకుడు డాక్టర్ శంకర్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సరిత, బి శిరీష, డి రాధిక, ఎం అనిల్ కుమార్, పి ఉదయశ్రీ, పి.విజిత, బి. జగదీష్, టి శ్రీను, మొహమ్మద్ మౌలానా, అనిత, లక్ష్మి, ఎస్ కే షరీఫా, ఐలయ్య పులి రాంచందర్ పాల్గొన్నారు.

ఆదివాసి గ్రామంపై గుత్తికోయిల దాడి

ఒకరికి తీవ్ర గాయాలు..

పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని అంకంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కౌశెట్టివాయి ఆదివాసి గ్రామంలో గుత్తి కోయలు, మంకిడి లక్ష్మణ్‌ను చితకబాదిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో కొంతమంది గుత్తి కోయ గిరిజనులు కౌశెట్టివాయి గ్రామంలో నివాసం ఉండేవారు. అందరూ వేరే కాడికి వెళ్లి పోయి, కల్లూరి అర్జున్ అనే గుత్తి కుటుంబం ఉంటుంది. ఈ కల్లూరి అర్జున్ గుత్తి కోయ వ్యక్తికి ఒక భార్య లక్ష్మి, కొడుకు ధను, ఒక కూతురు జీవిస్తున్నారు. అయితే 'ధను' అనే వ్యక్తి గతంలో ఒక అమ్మాయిని వివాహం చేసుకొని ఆమెను ఇబ్బంది పెడితే ఆమె గత సంవత్సరం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఇటీవల మంగపేట మండలం బొంబాయి గూడెం గుత్తి కోయగూడెంకు చెందిన ఒక మహిళను తీసుకొచ్చాడు. ఆమెను కూడా కొట్టి ఇబ్బందులకు గురి చేస్తే వెళ్లిపోయిందని తెలిసింది. 'ధను' అనే వ్యక్తి కౌషెట్టివాయిలోని ఓ ఆదివాసి కుటుంబానికి చెందిన ఓ బాలికకు, అతని చెల్లెలకు తన ఫోన్ నెంబర్ రాసి ఇచ్చి ఆమెకు ఇచ్చి ఫోన్ చేయించు అని వాళ్ల చెల్లెను ఆమె దగ్గరికి పంపించాడు. ఆమె





ఆ చిట్టిని(లెటర్) ఆ కుటుంబ పెద్దలకు అందించింది. 'ధను' అనే వ్యక్తి గ్రామంలో చాలా ఆదివాసి మహిళలపై ఇలానే చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిసింది. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 'ధను' అనే గుత్తి కోయ వ్యక్తిని పిలిచి మాట్లాడారు. ఎందుకు నీ ఫోన్ నెంబర్ రాసి ఇచ్చి ఇస్తున్నావు అని నిలదీశారు. దీంతో అతడు ఓ గ్రామానికి వెళ్లి 10మందితో గుత్తి కోయలతో తిరిగివచ్చి ఒక్కడే ఉన్న మంకిడి లక్ష్మణ్ అనే ఆదివాసిని చితక కొట్టారు. ఈ పంచాయతీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినట్లు సమాచారం. ఏది ఏమైనా కల్లూరి అర్జున్, అతని కొడుకు 'ధను' అనే గుత్తి కోయ కుటుంబాలతో మాకు ప్రాణహాని ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వారికి తగిన న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు.

పొట్ట కూటి కోసం వస్తే వలస కూలీలపై అఘాయిత్యాల

బాధ్యులైన బీజేపీ మండలాధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి

బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మాండవి

నవతెలంగాణ-వెంకటాపురం

పొట్టకూటి కోసం చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి కూలి పనులకు వచ్చిన మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన బీజేపీ మండల అధ్యక్షుడు ఆర్ రాజశేఖర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని చతిస్గఢ్ రాష్ట్ర బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్‌మాండవి పేర్కొన్నారు. వలస కూలీలపై ఇటువంటి ఘటనలు పునావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామంలో వలస కూలీలతో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామానికి ఓ రైతుకు పనుల కోసం వచ్చిన ఓ మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు ఆర్ రాజశేఖర్ అత్యాచార యత్నానికి పాల్పడ్డట్టు వచ్చిన వార్తలను సాంఘిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్నానని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన ఆయన సంఘటన



వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమాయక గిరిజన మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పిఏసిఎస్ అధ్యక్షులు మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ సీతాదేవి, భద్రాచలం నియోజకవర్గం బి బ్లాక్ నాయుడు సాంబశివరావు, మన్యం సునీల్, చత్తీస్గఢ్ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.



అడవులను కాల్చడం మానవ మనుగడకే ప్రమాదం

ములుగు అటవీ క్షేత్ర అధికారి డోలి శంకర్

ఇప్పపువ్వు సేకరణకు అటవీశాఖ ఆధ్వర్యంలో గ్రీన్ షాడో నేట్ల పంపిణీ

నవతెలంగాణ-ములుగు

అడవిలో మంటలు పెట్టి అడవులను కాల్చడం మానవ మనుగడకే ప్రమాదమని, ఆ చెట్లు మనకు మంచి ఆక్సిజన్ ఇచ్చి రక్షణ కోసం ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ములుగు అడవి క్షేత్ర అధికారి డోలి శంకర్ అన్నారు. అడవిలో మంటలు, ఇప్పపువ్వు సేకరణపై వెంకటాపూర్ మండలాలలోనీ బండ్లపాడు, ఊట్ల గ్రామాల సరిహద్దులో గల అడవిలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ములుగు రేంజ్ అడవి క్షేత్రాధికారి డోలి శంకర్ ఇప్పపువ్వు సేకరణ సమయంలో ఇప్ప చెట్లు క్రింద క్లీనింగ్ కొరకు మంటలు పెట్టకుండా వారికి గ్రీన్ షాడో నెట్స్ పంపిణీ చేశారు. ఇది వరకు జరిగిన అవగాహన సదస్సులో వారికి ఇప్ప చెట్లు క్రింద ఎవరికైతే నిప్పు పెట్టకుండా క్లీన్ చేసినట్లయితే వారికి బహుమతులు ప్రదానం చేస్తామని హామీ ఇవ్వడంతో ఇప్ప చెట్లు వద్దకు వెళ్లి చూడగా ఇప్ప చెట్ల కింద అంతా క్లీన్ చేసి ఉండడం గమనించారు. ఎవరైతే ఇప్పచెట్ల క్రింద క్లీన్ చేసుకుని ఇప్పపువ్వులు సేకరిస్తున్న వారికి బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ జా డిఆర్ఓ రవి, ఎఫ్ఎస్ఓ, రాజేశ్వరి ఎఫ్బిఓ రజిత, ఎఫ్బిఓ, స్వర్ణలత ఎఫ్బిఓ, రూప్ కుమార్ ఎఫ్బిఓ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



ములుగు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా గుంటోజు పావని

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ శుక్రవారం జిల్లా కేంద్రంలో ములుగు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా గుంటోజు పావని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు మండలంలో మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా గుంటోజు పావని ఎన్నికయ్యేందుకు శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా మహిళ నాయకులకు అండగా ఉండి సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ తనను గుర్తించి మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమించినందుకు మంత్రి సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కల్యాణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్,ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి ,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కొగిల రాంబాబు పాల్గొన్నారు.



టీజీ సెట్ నోటిఫికేషన్‌కు ఎదురు చూపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలోని అనేక మంది విద్యార్థులు టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం తొలి త్రైమాసికంలో ఈ నోటిఫికేషన్ విడుదలవుతుండగా ఈసారి అది ఆలస్యమవుతోంది. విద్యాశాఖ వర్గాల సమాచారం ప్రకారం పీజీ సెట్ మెంబర్ సెక్రటరీ నరేష్ కుమార్ రెడ్డి ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా నియమించబడ్డారు. తద్వారా తన కొత్త బాధ్యతల్లో నిమగ్నమై ఉండటంతో టీజీ సెట్ నోటిఫికేషన్ విడుదలకు ఆలస్యం జరుగుతోందని విశ్వసనీయ సమాచారం. తెలంగాణలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల కోసం సెట్ లేదా నెట్ అర్హత అవసరం. ప్రత్యేకంగా ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కళాశాలలో బోధనకు సెట్ అర్హత ఉన్న అభ్యర్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి. దీంతో, ఇటీవల పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు టీజీ సెట్ 2025 నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ తక్షణ చర్యలు చేపట్టి నోటిఫికేషన్ త్వరగా విడుదలయ్యేలా చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

దుర్గంపేటలో సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని దు ర్గంపేటలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాను సారం మాజీ సర్పంచ్ కూనమల్ల రవీందర్ ఉచిత బియ్యం పంపిణీ ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రతి పేద వాడి కళ్ళలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుకన్య, గ్రామ మాజీ సర్పంచులు, తదితర కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షు, కార్యదర్శులుగా పెండ్యాల భద్రయ్య, శ్రావణ కుమార్

నవతెలంగాణ-పరకాల



2025-26 సంవత్సరానికి గాను పరకాల కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఎలక్షన్ ఆఫీసర్స్‌గా పి.వేణుయాదవ్, జంగిలి రాజు వ్యవహరించారు. నూతన అధ్యక్షులుగా, పెండ్యాల భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా, ఎం శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా కె శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీగా, డి.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమ్మద్ సాబీర్, ట్రెజరర్‌గా రాహుల్ విక్రమ్, ఈసీ మెంబర్‌గా ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గంగిరేనిగూడెం గ్రామానికి చెందిన జంగిలి రాజమౌళి ఇటీవల అనారోగ్యంలో మతి చెందాడు. రాజమౌళి ఆర్థిక పరిస్థితిని చూసి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాజమౌళి కుటుంబానికి పరామర్శించి తమ వంతుగా 7500 అందించడం జరిగింది అలాగే వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ శానం పరమేష్ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గండి రాజయ్య నాయకులు శ్రీపతి అశోక్ జలిగపు అశోక్ శానం రమేష్ జితేందర్ బంగారి రాజయ్య రమేష్ లు పాల్గొన్నారు.

డీసీవోను కలిసిన పిఎసిఎస్ వైస్ చైర్మన్

నవతెలంగాణ-శాయంపేట



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇటు వలే మంచిర్యాల జిల్లా నుండి హన్మకొండ జిల్లాకు నూతన డిసిఒ గా పదవి బాధ్యతలు చేపట్టిన బొక్క సంజీవరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన శాయంపేట మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి. అనంతరం మాట్లాడుతూ శాయంపేట పిఎసిఎస్ సంఘానికి మీ వంతు సహాయ సహకారాలు అందించి సంఘం బలోపేతానికి తోడ్పడాలని కోరారు వారు సానుకూలంగా స్పందించారు.

పల్లకొండ సతీష్‌కు డివిజన్ అధ్యక్షుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-నయీంనగర్



తెలంగాణ రాష్ట్ర రీజినల్ ఆథారిటీ (ఆర్టిఏ)మెంబెర్ గా పదవి బాధ్యతలు స్వికరించ్చిన పల్లకొండ సతీష్ ను 60వ డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్ కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ అధ్యక్షులు మనోహర్, 4వ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, డివిజన్ నాయకులు కమల్ కుమార్ పాల్గొన్నారు.

లక్ష్మీతండాలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని ఎంపీపీఎస్ లక్ష్మీ తండాలో ఆ పాఠశాల హెచ్ఎం లావుడ్య రాజు అధ్యక్షతన ఉపాధ్యాయులు రాజయ్య పర్యవేక్షణలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి, బి.లీలాబాయి, ఆర్.భానుప్రసాద్ రెడ్డి, సుజాత, దిలీప్, సాయితేజ, అరుణ్ కుమార్, చంద్రశేఖర్, సిఆర్పిలు మొగిలిచర్ల శ్రీనివాస్, సిహెచ్. రాజకుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

. ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగాముందుండాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అన్నారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా సమావేశం చిలుపూరు మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మంతెన లవన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ సభ్యత్వాలను పెంచాలని తెలిపారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందంజంలో ఉండాలని సూచించారు.

ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా మ హిళా విభాగం అధ్యక్షురాలు డా.మాధంశెట్టి వరూధిని, ప్రధాన కార్యదర్శి గంగి శెట్టి అనుజ, రీజియన్ ఛైర్మెన్ పడకంటీ రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా రాములు, నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ సవరణలను ఉపసంహరించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల చట్టం పేరిట పాత పెన్షన్ నిబందనల్లో మార్పు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక బిల్లులో భాగంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ పౌర సేవల నిబంధనల సవరణ బిల్లు ప్రవేశ పెట్టిందని, ఈ సవరణ పాత పెన్షన్ (ఓ పి ఎస్) లో కొనసాగుతున్న పెన్షనర్ల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదని, దాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. పెన్షనర్ల ఆర్థిక భద్రతకు భరోసా లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సిపిఎస్) ను రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ (ఓపిఎస్) అమలు చేయాలని ఒక వైపు దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఉద్యమిస్తున్న తరుణంలో, సిపిఎస్ స్థానంలో ఏ భద్రత లేని ఏకత పెన్షన్ పథకం (యుపిఎస్) ప్రవేశపెట్టి గందరగోళానికి గురి చేస్తుందని, ఇప్పుడు మరో వైపు పాత పెన్షన్ పొందే వారికి కూడా అన్యాయం చేస్తూ అందులో సవరణలకు చేస్తుందని అన్నారు. ఈ సవరణల ద్వారా పెన్షన్ దారులకు వేతన సవరణలు ఉండవని,పెన్షనర్ల ఆర్థిక భద్రతకు ఇది భంగకరం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల పేరిట పెన్షనర్లను దొంగదెబ్బ తీసిందని మండిపడ్డారు. పౌర సేవల నిబంధనల సవరణల బిల్లు ను వెంటనే రద్దు చేసి దేశంలోని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకం (ఓపీఎస్)ను కొనసాగించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉద్ధతం చేస్తామని హెచ్చరించారు.

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా చేస్తున్నామని అన్నారు.

అధికారులు నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సమీకత జిల్లా కలెక్టరేట్ నుంచి డిఎం సివిల్ సప్లైస్ మహేందర్ పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకే స్కిల్ యూనివర్శిటీలు



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకే అన్ని జిల్లాల్లో స్కిల్ యూనివర్శిటీలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్ నందు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళా నిర్వహించగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాల లక్ష్యంతో నిరంతరం ప్రజలకు అండగా ఉండేందుకు కృషి చేస్తుందన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే జాబ్ మేళా... ఎమ్మెల్యే రేవూరి

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన కారు గ్యారెంటీలతోపాటు నేను నియోజకవర్గ ప్రజలకు మూడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ప్రధానంగా నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాట ఇచ్చినట్లు వెల్లడించారు. అందులో భాగంగానే 55 కంపెనీలతో లలిత కన్వెన్షన్ వేదికగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నానన్నారు. సుమారు 5 మండలాల నుండి నిరుద్యోగ యువతీ యువకులు భారీగా తరలివచ్చారు.ఈ జాబ్ మేళాలో సుమారు 10వేల మందికి పైగా పాల్గొనగా వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీళ్ళు, భోజన సదుపాయం, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.జాబ్ మేళ విజయవంతం కావడానికి గత 15 రోజులుగా వివిధ శాఖల అధికారులు,పార్టీ శ్రేణులు, ప్రధానంగా పోలీస్ శాఖ అధికారులు కషి చేసినట్లు వెల్లడించారు. వారందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు.

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం...

హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. తదుపరి శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్లను అందించేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాంకడే, కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకటరెడ్డి, సంధ్యా రాణి , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రోగి ప్రాణాలను కాపాడిన 'మెడికవర్'

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



77 సంవత్సరాల వయస్సు గల మమిడపల్లి ముకుందా చారి తీవ్రమైన గుండెపోటుతో మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి రావడం జరిగింది. అతనికి తీవ్ర ఇన్ఫీరియర్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ , తీవ్ర లెఫ్ట్ వెంట్రిక్యులర్ ఫెయిల్యూర్, కార్డియోజెనిక్ షాక్ ఉన్నట్టు నిర్ధారణ అయ్యింది. అతను ముందుగా ఇతర హాస్పిటల్స్‌లో చూయించుకోవడం జరిగింది. కానీ ఏ హాస్పిటల్స్ వారుకూడా అతనకి గుండె ప్రొసీజర్ చేయడానికి ముందుకు రాలేదు. అంత సంక్లిష్టమైన పరిస్థితుల్లో మెడికవర్ హాస్పిటల్స్ కార్డియాలజీ విభాగం డాక్టర్ షఫీ పాలగిరి, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ గుండె ప్రొసీజర్ నిర్వహించి రోగికి నూతన జీవితాన్ని అందించడం జరిగింది. అనంతరం డాక్టర్ షఫీ పాలగిరి మాట్లాడుతూ ముకుందా చారి కేసు చాలా సంక్లిష్టమైంది, ఎందుకంటే అతనికి ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్ ఉన్నది. రైట్ కరోనరీ ఆర్టరీ 100శాతం అడ్డంకితో, లెఫ్ట్ సర్కమ్‌ఫ్లెక్స్ ఆర్టరీ 80శాతం అడ్డంకితో, లెఫ్ట్ యాంటీరియర్ డిసెండింగ్ ఆర్టరీ స్టెనోసిస్ ఉండగా, కుటుంబం కార్డియాక ఆపెన్ బైపాస్ సర్జరీ) కు అంగీకరించలేదు. ఈ అత్యంత సంక్లిష్టమైన కేసు లో, డాక్టర్ షఫీ, సీనియర్ ఇంటర్వెంక్షనల్ కార్డియాలజిస్ట్, మరియు ఆయన నిపుణుల బందం, డాక్టర్ శ్రవణ్ రాంపెల్లి ఇతర అత్యవసర విభాగం నిపుణుల బృందం, నర్సింగ్ సిబ్బంది అందరు కలసి రోగి ప్రాణాలు రక్షించారు.

చికిత్స అనంతరం, థ్రోంబోలై సిస్ హిమోడైనమిక్ స్థిరీకరణ నిర్వహించిన ఇంటెన్సివిస్ట్‌లు, నర్సింగ్ సిబ్బంది ముఖ్యమైన పాత్ర పోషించారు.మార్చి 7 నుండి మార్చి 31 వరకు నెల రోజుల హాస్పిటలైజేషన్ అనంతరం, శ్రీ ముకుందా చారి ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ కేసు చాలా ప్రమాదకరమైనది, రోగికి వయోభవం మరియు పున రావత కార్డియాక్ అరెస్టుల కారణంగా ఇది చాలా పెద్దసవాలుగా మారింది.ఈ సమయంలో ఎన్నో సవాళ్ళను ఎదురుకోవడం జరిగింది. ఈ విజయవంతమైన చికిత్స మా ఆసుపత్రి ఆధునిక సదుపాయాలు, మా కార్డియాక్ బృందం అంకితభావాన్ని బలంగా చూపిస్తుందన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-లింగాలగణపురం



నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నాగారం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది. బొట్ల రాములు అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి రావుల సదానంద్ హాజరై మాట్లాడుతూ రేషన్ కార్డు తప్పనిసరి నిబంధన తొలగించారు. సిపిఐ గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ మరాటి చంద్రయ్య జాయింట్ సెక్రెటరీ కిమిడిశ్రీశైలం ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. నాయకులు బొట్ల మహేందర్ సమావేశంలో నరేష్, ప్ర శాంత్, ఎల్లయ్య, ఉనిల్, స్వామి, రవి, శ్రీను, రవి, సిద్ధులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, మల్కాపూర్, చిన్నపెండ్యాల, స్టేషన్ ఘన పూర్ మున్సిపల్ పరిధి చాగల్లు, శివునిపల్లి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పేదోడి కడుపు నింపాలనే సీఎం రేవంత్ రెడ్డి దేశంలో ఏ ప్రభుత్వం చేయనిరీతిగా రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఆనాడు రూ.2లకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి సైతం పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10 లక్షలమంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యంకు రూ.13 వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా, అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితి నెలకొన్నప్పటికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపడం లేదని అన్నారు. మరో 3మాసాల్లో మల్లన్న గండి లిఫ్ట్ - 1పనులను పూర్తి చేసి వర్షాకాలంలోపు చిల్పూర్, వేలేరు మండలాలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది లోపు దేవాదుల పనులను పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని స్పష్టతనిచ్చారు.

ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆర్డిఓ డిఎస్ వెంకన్న, తాహసిల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్, శ్రీనివాస్, ఎంపిడిఓ విజయశ్రీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీద సురేష్, జిల్లా నాయకులు చింత కుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదే వెంకన్న, మామిడాల లింగారెడ్డి, పోగుల సారంగ పాణి, బొమ్మిశెట్టి బాలరాజు, బూర్ల శంకర్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, మాదిరెడ్డి య శ్వంత్‌రెడ్డి, ఇల్లందుల విజయ్, గడ్డమీది వెంకటస్వామి, తాళ్లపల్లి సమ్మయ్య, తాళ్లపల్లి సంపత్, సతీష్ , నాగరబోయిన శ్రీరాములు, కొలిపాక సతీష్, రజాక్ యాదవ్, అజయ్ రెడ్డి, అయిలపాక శ్రీనివాస్, రంగు రమేష్, ఇల్లందుల విజయ్, వెంకటయ్య, చింత ఎల్లయ్య, రామకృష్ణ, పల్లె రవి, అధికారులు, పాల్గొన్నారు.

ప్రజల ఆలోచన విధానంలో మార్పురావాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



నిరుద్యోగులకు సర్కారు ఉద్యోగం కావాలనీ, ప్రజలు కేంద్రు రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే ఉచిత సంక్షేమ పథకాలు కావాలని కోరుకుంటున్నారు. తమ పిల్లల్ని మాత్రము ప్రైవేట్ పాఠశా లలకు పంపడానికి ముగ్గు చూపడం విడ్డూరంగా ఉందని తిరుమలగిరి మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయతీ కూడలిలో శుక్రవారం పుల్లయ్యమాట్లాడుతూ ప్రజలందరూ అర్హులైన వారం దరికీ సంక్షేమ పథకాలు కల్పించాలని ఆందోళన చేయడం పరిపాటేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా ప్రైవేటు విద్యా వైపు మొగ్గు చూపడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పాఠశాలలు నిర్మించి, ఉపాధ్యాయుల నియామకం చేసినను గ్రామీణ ప్రాంతంలో అనేక పాఠశాలలో పిల్లలు లేక పాఠశాలలు మూతపడుతున్న పరిస్థితి నెలకొంటుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి మండలంలో దాదాపు 20 వరకు ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇటు పాఠశాలలు మూత పడుతుండగా గ్రామీణ ప్రాంతంలో ఒకరిని చూసి ఇంకోరు సామాన్య ప్రజలు కూడా తమ పిల్లలను ప్రైవేటు విద్యా వైపు ఆకర్షించడం విచారకరము ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.

ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శిగా రాములు నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శిగా పాలకుర్తి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు గుగులోతు రాములు నాయక్ ను నియమిస్తూ శుక్రవారం ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ నందగిరి రజనీకాంత్, జిల్లా అధ్యక్షుడు మొలుగూరి యాకయ్య గౌడ్, చైర్మన్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారని మండల అధ్యక్షుడు అనుముల అంజీరావు తెలిపారు. ఈ సందర్భంగా రాములునాయక్ మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమకారులను ఐక్యం చేసి పోరాటం చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన ఉద్యమకారులు అందరికీ కతజ్ఞతలు తెలిపారు. రాములు నాయక్ నియామకంపట్ల రమేష్‌గౌడ్,దండయ్య,యాకయ్య కృతజ్ఞతలు తెలిపారు.

రాములోరి పేరుతో ఘరానా మోసం

- నకిలీ రశీదు బుక్కులతో అక్రమ వసూలు
- శ్రీరామ నవమి పేరుతో చందాల దండ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎండోమెంట్ అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి



రాములోరి పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన సంఘ టన శుక్రవారం వెలుగు లోకి రావడంతో నకిలీ బుక్కులతో శ్రీరామనవమి పేరున అక్రమంగా చందాల వసూళ్లకు పాల్పడిన వ్యక్తులపై శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఇన్చార్జి ఈవో సల్వాది మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పాలకుర్తిలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఈవో ఛాంబర్‌లో డిప్యూటీ కమిషనర్ జి సాయికృష్ణ, ఆలయ ఈవో మోహన్ బాబు మాట్లాడుతూ ఈనెల6న జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం సందర్భంగా వల్మిడి గ్రామంలో గల ఉత్సాహ కమిటీ సభ్యుల పేరుతో ఆలయానికి ఎటువంటి సంబంధం లేకుండా నకిలీ బుక్కులను ఆలయం పేరుతో తయారు చేయించి, ఈవో సంతకాల పేరుతో చందాల వసూళ్లకు పాల్పడ్డారని తెలిపారు. 500 మొదలుకొని పదివేల వరకు నకిలీ బుక్కుల ద్వారా 109 వరకు నకిలీ రసీదులు భక్తులకు అందజేసి వసూళ్లకు పాల్పడ్డారని తెలిపారు. నకిలీ బుక్కుల తయారీతో అక్రమంగా చందాలకు పాల్పడుతూ నకిలీ బుక్కులపై ఈవో సంతకాలు చేసిన వ్యక్తులపై చెర్లెలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివద్ధి కోసం దాతలను ప్రోత్సహించకుండానే అక్రమ వసూళ్లకు పాల్పడుతూ దేవుడినే మోసం చేసేందుకు కొంతమంది పాల్పడడంతో ఆలయాన్ని అభివద్ధి చేసేందుకు ముందుకు వచ్చే దాతలు సైతం వెనుకడుగు వేసే పరిస్థితి దాపురించింది. దేవుడినే మోసం చేసేందుకు నకిలీ బుక్కులను తయారు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా నకిలీ బుక్కుల పేరుతో చందాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారని తెలిపారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం లోని అలింపూర్ గ్రామం లో అలింపూర్ మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ అద్వర్యం లో సన్న బియ్యం పంపిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌక ధరల దుకాణల లో సన్న బియ్యం పంపిణి ప్రతిష్టత్మాకంగా ప్రారంభించి పేదల మనసులు గెలిచుకున్నరన్నారనీ అన్నారు. ఉరూర సన్న బియ్యం పండుగలు జరుగుతున్నాయని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చోరువా తో ఊరురా అభివద్ధి పనులు జరుగుతున్నాయాన్నారు.

ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్ ఉపాధ్యక్షులు పాపయ్య,యాదగిరి కొడవటూర్ దేవస్థాన కమిటీ డైరక్టర్ మంతపురి రాములు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెదపాటి కరుణాకర్,పరమేశ్వర్, గందమల శ్రీనివాస్ ఎలికట్టే పుష్ప మైనారిటీ నాయకులు నజీర్ డీలర్ ఐలమ్మ కనకయ్య, పంచాయితీ కార్యదర్శి రేవతి కారోబార్ మురళి, గ్రామస్థులు నర్సిములు, యాదయ్య, దాసు కరుణాకర్, బాలసిద్దులు, బాలయ్య సుధాకర్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్. నవతెలంగాణ ఎల్కతుర్తి.. టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడి తల సతీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సత్య సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27 న జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది వస్తున్న సందర్భంగా, స్థానిక మండల నాయకులు కార్యకర్తలు సభ స్థలాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన వ్యతిరేకతతో జనం ఉన్నందున సభ భారీ ఎత్తున సక్సెస్ అయ్యే అవకాశం ఉన్నది. రాష్ట్రం నాలుగు మూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పార్కింగ్ సౌకర్యం అన్ని విధాల సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు. ఎల్కతుర్తి మండలం కేంద్రం నుండి అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు మండల సురేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వేబోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా గుండేటి సతీష్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి మదర్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



అర్హులైన వారు రాజీవ్ యువ వికాసం పథకమును దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి అన్నారు. శుక్రవారం జనగాం జిల్లాలో మీ సేవను సందర్శించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి యువజన విభాగం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ యువతీ, యువకులకు ఈ పథకం గురించి వివరిస్తూ ఈ పథకం మీ సేవలోనే కాకుండా, మీ దగ్గర ఉన్న ఆదాయం ,కుల దవీకరణ పత్రం తోపాటు సంబంధించిన ఆధార్ కార్డ్ ,రేషన్ కార్డ్, పాన్ కార్డ్ తీసుకొని మీ మీ మండలాల్లో ఎంపీడీవో కార్యాలయంలో కూడా ఈ పథకమును దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది అన్నారు.

ఈ పథకాన్ని అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించింది. జనగాం జిల్లాలో అర్హులైన ప్రతివారు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మారబోయిన శ్రీనివాస్,చిక్కుడు నాగేష్, ఆవునూరి భాస్కర్,సత్యనారాయణ, మహేందర్, మహమ్మద్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకై సంవిధాన్ యాత్ర

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నవతెలంగాణ -హసన్ పర్తి: రాజ్యంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో యాత్రను నిర్వహిస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. జాతీయ కాంగ్రెస్ ఆదేశాల మేరకు శుక్రవారం హసన్ పర్తి మండలంలోని కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లి, అర్వపల్లి గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించడం జరిగింది.తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది.ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోర్క పూల,కాంగ్రెస్ నాయకులు పింగిలి వెంకట్ రెడ్డి, కేతపాక సునీత,వీసం సురేందర్ రెడ్డి, రామంచ ఐలయ్య,మదన్ గౌడ్,జట్టి యుగేందర్, మంద రాజు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

8

మహబూబాబాద్

శనివారం | ఏప్రిల్ 05, 2025 | www.navatelangana.com

నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు



నవతెలంగాణ-నెక్కొండ

నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న విస్తృత దాడులలో భాగంగా నర్సంపేట ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నెక్కొండ పోలీస్ సిబ్బందితో కలిసి తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. మండలంలోని చెరువు ముందరితండా, కున్సోతుతండా గ్రామాలలో దాడులు నిర్వహించి 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 1500 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. బానోతు బుల్లి, బోడ రవి, కున్సోతు శంకర్ వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. దాడులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై రజిత, టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి, పోలీసులు రమేశ్, చిమనాయక్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కి యువత బానిస కాకూడదు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటి డ్రగ్స్ కో-ఆర్డినేటర్ లెంకల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ దుష్పరిణామాలుపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభించాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరి ఒత్తిడికీ లోనవకూడదన్నారు. డ్రగ్స్ మనశరీర ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తాయని, యువత దీనికి దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకెల సంతోష్‌రెడ్డి, సీహెచ్.మైసయ్య, గడిచెల రాజు, అలువాల యాదగిరి, ఎం.డి మున్నీ, ఉడుత రవి, సోమ ప్రవీణ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వరంగల్

సన్న బియ్యం పథకాన్ని అందరూ వినియోగించుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా చేసుకుని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్‌లు కోరారు. మండలంలోని మాల్యా తండా గ్రామంలో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ అదికారులతో కలిసి వారు ప్రారంబించారు. ఈకార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గోపనపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి దేవాలయం చైర్మన్ బెల్లం రాధిక రాజు, నాయకులు నాంపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరూరికి శుభాకాంక్షలు తెలిపిన నరసింహా



నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు శుక్రవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ముడుసు నరసింహ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆరూరి రమేష్ పుట్టినరోజు సందర్భంగా ముడుసు నరసింహ, బిజెపి నాయకులు ఆయనను కలిసి పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ముడుసు నరసింహ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఆరూరి రమేష్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఊకంటి వనంరెడ్డి, జక్కు రమేష్, బండి హరీష్, వెంకట్ రెడ్డి, పోగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ చౌరస్తాలో.. చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-కాశిబుగ్గ

లక్ష్మి గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాశిబుగ్గ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కాశిబుగ్గ వర్తక సంఘం అధ్యక్షుడు గుండేటి కృష్ణమూర్తి, 19, 20వ డివిజన్ల కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా లక్ష్మి గణపతి సహకార పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా వేసవిలో 80 రోజులపాటు చలివేంద్రాన్ని తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో 80 రోజులపాటు మధ్యాహ్నం మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రామనాథం రఘు కిషోర్ - ప్రవీణ దంపతుల సహకారంతో ఫ్రిడ్జ్ ద్వారా చల్లని మినరల్ వాటర్ ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 8గంటల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. మజ్జిగ దాతగా సంఘం ఫౌండర్ దివంగత వంగరి ప్రవీణ్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి వంగరి కల్యాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, మండల శ్రీరాములు, వడిచెర్ల సదానందం, గుల్లపల్లి రాజ్‌కుమార్, ఓరుగంటి కొమురయ్య మండల సురేష్, దుస్స కృష్ణ, కాశిబుగ్గ వర్తక సంఘం, లక్ష్మీ గణపతి సహకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగంలో రోబోల ఉపయోగం

నవతెలంగాణ-కాశిబుగ్గ

పారిశ్రామిక రంగంలో రోబోలు విస్తృతంగా ఉపయోగపడతాయని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఇక్బాల్ అన్నారు. శుక్రవారం దేశాయిపేట రోడ్డులోని ఓయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన అన్యువల్ రోబోటిక్ ఫేయిర్ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఇక్బాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు చేసేందుకు సాధ్యం కాని పనులను అనగా అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన పనులను చేసేందుకు రోబోలను ఉపయోగిస్తారని తెలిపారు. ఉత్పాదక శస్త్ర చికిత్స ఆయుధ తయారీ ప్రయోగశాల పరిశోధనలు, వినియోగదారులు పారిశ్రామికవేత్తలను భారీ స్థాయిలో తయారు చేసే కార్యకలాపాలకు రోబోలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ పారిశ్రామిక రోబోలు ఉపయోగంలో ఉన్నాయన్నారు. జపాన్ దేశం తన ఉత్పాదక రంగంలో ఎక్కువగా రోబోలు ఉపయోగిస్తున్న దేశంగా గుర్తింపు పొందిందదన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఘనంగా క్రిష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కొత్తవాడలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం క్రిష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రిష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వట్నాల శ్రీనివాస్ చేతుల మీదుగా అప్పర్ కిండర్ గార్టెన్, 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట, గోపాల్‌పూర్, కాజీపేట బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో దేశాయిపేట బ్రాంచ్ ప్రిన్సిపల్ కళ్యాణ్‌రామ్, గోపాల్‌పూర్, కాజీపేట బ్రాంచ్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేలవంచ గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్



నవతెలంగాణ-గూడూరు

నేలవంచ ఏజెన్సీ గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోంతు హుస్సేన్ నాయక్ అధికారులకు ఆదేశించారు శుక్రవారం సాయంకాలం ఏజెన్సీ గ్రామమైన నేలవంచను సందర్శించారు ఈసందర్భంగా గ్రామస్తులు హుస్సేన్ నాయక్ కు స్వాగతం పలికారు. గ్రామంలో పేరుకుపోయిన సమ స్యలను గిరిజనుల ద్వారా తెలుసుకున్నారు. రోడ్డు మార్గం, ప్రధానంగా త్రీఫేస్ విద్యుత్ సమస్య, పోడు భూముల సమస్య, మిషన్ భగీరథ నీరు, ఫోన్ సిగ్నల్ సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని అత్యంత మారుమూల ఏజెన్సీ గ్రామమైన పలు సమస్యలు పేరుకు పోయాయని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశించానన్నారు. గ్రామం నుండి పలుమార్లు ఎస్టీ కమిషన్‌కు సమస్యల పై ఫిర్యాదులు అందాయని అందులో భాగంగా సందర్శించామని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో జిల్లా అటవీ శాఖాధికారి విశాల్, డివిజనల్ అటవీ శాఖాధికారి చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఎస్సీ నగేష్, ఎంపీడీవో వీరస్వామి, డిప్యూటీ తహసీల్దార్ గోలి కోమల, అటవీ శాఖాధికారి బి.సురేష్, ఎంపీవో సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

అధికారుల సర్వే తో కలకలం...

రోడ్డు వెడల్పును తగ్గించాలని వినతులు ఇచ్చిన ప్రయోజనం శూన్యం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుంచి దర్గా వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమానికి సంబంధించి ఆర్‌అండ్‌బీ ఉన్నతాధికారులు శుక్రవారం పరిశీలించడంతో దుకాణాలు, హోటల్, గృహాలు యజమానుల గుండెల్లో గుబులు రేపుతోంది. గతంలో ఈ రోడ్డును 100 అడుగుల వెడల్పుతో ప్రభుత్వం మంజూరు చేయగా ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు 80 అడుగులకు తగ్గించారు. 80 అడుగుల వెడల్పుతో నిర్మించేందుకు కొద్దిరోజుల క్రితం దుకాణాలకు ఇళ్లకు సంబంధించిన కాంట్రాక్టర్ సిబ్బంది మార్కింగ్‌లు కూడా వేసి వెళ్లారు. దీంతో కేసముద్రంస్టేషన్, కేసముద్రం విలేజ్ గ్రామాల్లో వందలాది దుకాణాలు ఇల్లు పూర్తిగా కోల్పోవాల్సిన ప్రమాదం నెలకొంది. ఈక్రమంలో అప్పట్లోనే కేసముద్రం విలేజ్‌లో గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డు వెడల్పు చేయడం వల్ల తమ ఇల్లు పూర్తిగా కోల్పోయి రోడ్డున పడతామని పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తూ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆమరుసటి రోజున రోడ్డు వెడల్పు తగ్గించాలంటూ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌లకు వినతి పత్రాలను అందజేశారు. ఈవినతి పత్రాలను అందజేసిన సమయంలో వారు రోడ్డు వెడల్పులో ఎవరికి నష్టం జరగకుండా నిర్మించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈహామీతో సంబరపడుకుంటూ వెళ్లిన దుకాణదారులకు, యజమానులకు తాజాగా నిర్వహించిన సర్వే గుబులు రేపుతోంది. నాయకులు హామీలు ఇచ్చినప్పటికీ మళ్ళీ 80 ఫీట్లకే రోడ్డు నిర్మిస్తామని తాజాగా ఆర్అండ్‌బీ అధికారులు చెబుతుండడంతో దుకాణాలు, హోటల్, గృహలు, యజమానుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా రోడ్డు వెడల్పు విషయంలో అధికారికంగా ఒక ప్రకటన చేసి దుకాణ, ఇళ్ళ యజమానుల్లో ఆందోళనను తొలగించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

తెరుచుకోని ఆర్ అండ్‌బీ డీఈ కార్యాలయం..!

సమయపాలన పాటించని ఉద్యోగులు



నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీలో సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇటీవల మండల కేంద్రంలోని అంగడి ప్రాంగణంలో ఉన్న భవనంలో రోడ్డు భవనాల శాఖ డిప్యూటీ ఇంజనీరింగ్ కార్యాలయం ప్రారంభించారు. ఏజెన్సీ మండలాలైన గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం ఇనుగుర్తి అనుసంధానంగా డీఈ కార్యాలయం ప్రారంభించడం జరిగింది కాని అందులో ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో తెరుచుకోవడం లేదు. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కూడా కార్యాలయం తెరుచుకోలేదు. కలెక్టర్ స్పందించి తక్షణమే కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది భూక్య సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.



స్ఫూర్తి యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలోని డాక్టర్ బిబీఆర్ అంబేద్కర్ కూడలిలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహనీయుల స్ఫూర్తి యాత్ర కార్యక్రమ గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్యలు హాజరై మాట్లాడారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో మహనీయుల జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మహనీయుల స్ఫూర్తి యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన బాపు జగ్జీవన్‌రామ్, ఏప్రిల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు వర్ధన్నపేట మండలంలోని గ్రామాలలో మహనీయుల స్ఫూర్తి యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్‌కుమార్, టీఎంఆర్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, జాతీయ బీసీ సంక్షేమం సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో-కన్వీనర్ జంగిరి భాస్కర్, ప్రజా పార్టీ రాష్ట్ర నాయకులు మల్లెపాక చంద్రమౌళి, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు నందిపాక భాస్కర్, స్వామి, ఎస్టీ నాయకులు భీమానాయక్, అంబేద్కర్ సంఘం నాయకులు కుమారస్వామి, గణేష్, ప్రభాకర్, రమేష్, లాలు నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్‌లో నేడు(శనివారం) గ్రామ అంబేద్కర్ సెంటర్ నుండి జై భీం, జై బాపు, జై సంవిదాన్ పాదయాత్రను శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభిస్తారని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట పాదయాత్ర ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ పాల్గొననున్నట్లు తెలిపారు.

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 14 వరకు గడువును పొడిగించినట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలు, క్రిష్టియన్ యువతీ యువకులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

- డీఎంహెచ్‌వో డాక్టర్ రవి రాథోడ్



నవతెలంగాణ-తొర్రూర్

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రజలు డాక్టర్లను దేవుళ్ళుగా భావించి మన దగ్గరికి వస్తుంటారని వారికి స్వచ్ఛమైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. శుక్రవారం స్థానిక అపరాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జి.మురళీధర్ పదవి విరమణ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రవిరాథోడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, వైద్య వృత్తి చాలా ముఖ్యమైనది, మురళీధర్ సేవలు మరువలేనివని, జిల్లాను ముందంజలో ఉంచడానికి ఆయన శ్రమించాడని రవి రాథోడ్ అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్‌రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసెస్ డాక్టర్ నాగేశ్వరరావు, తొర్రూర్ వైద్యాధికారులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ నందన, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, డీపీఎంవో వనాకర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, పురుషోత్తం, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టీకాల మైక్రో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ రవిరాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

విస్తృతవ్యాధి నిరోధక టీకాల మైక్రో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సూపర్వైజర్స్, స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, సూపర్వైజర్‌లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు టీకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనా రాయణ, ఆర్‌బీఎస్‌కే కో-ఆర్డినేటర్ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్స్ శారదా, గీత సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

జయంతి సభలను విజయవంతం చేయాలి

కేవీపీఎస్ మండల కమిటీ



నవతెలంగాణ-మరిపెడ

ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి సభలను విజయవంత చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ మరిపెడ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య తెలిపారు. పట్టణ కమిటీ సమావేశం గంగుల వెంకటేష్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాణాల ఎల్లయ్య పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రావు జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బిబిఆర్ అంబేద్కర్ జయంతి సభలను కేవీపీఎస్ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని గ్రామ గ్రామాన నిర్వహించాలని మండల కమిటీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర



నవతెలంగాణ-మరిపెడ

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేంధర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్‌లు అన్నారు. ఏఐసీసీ పిలుపులో భాగంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మరిపెడ మండలం తాళ్ల ఊకల్, వెంకంపాడు, చింతల గడ్డ తండా, బావోజి గూడెం, చిలంచర్ల, తదితర గ్రామాలలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను చేత బూని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యాత్ర ప్రాముఖ్యతనువి వరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్, సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానకు నేలరాలిన మొక్కజొన్న



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పలు గ్రామాలలో వడగండ్ల వానకు మొక్కజొన్న చేలు దెబ్బతన్నాయి భారీగా పంట నష్టం వాటిల్లింది. ఉరుములు మెరుపులతో కూడిన భారీగాలుల రావడంతో ఇంటి కప్పులు, రేకుల షెడ్లు దెబ్బతిన్నాయి. మామిడికాయలు భారీగా నేలరాలాయి. చేతి కందిన పంట వడగండ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

రైతు కుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులై ఉండి ప్రమాద వశాత్తు మరణించిన రైతు కుటుంబ సభ్యులకు శుక్రవారం సంఘం అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా మంజూరైన 50 వేల చెక్కును అందించారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, సంఘ సిబ్బంది, సంఘ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మేనేజర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-తొర్రూర్

ఆర్టీసీ సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేసే సంస్థ అభివృద్ధికి కషి చేసిన తమకు వయసు రీత్యా సంస్థ నుండి ఉద్యోగ విరమణ చేసి జీవనం సాగిస్తున్న మాకు సంస్థ నుంచి రావాల్సిన బెనిఫిట్స్ ఇప్పించాలని శుక్రవారం తొర్రూర్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించి డిపో మేనేజర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రిటైర్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

స్థూపం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు, ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.కె ముక్తార్ పాష స్థూపం ఈ నెల 15న జరిగే ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐఎంఎస్ మండల అధ్యక్షులు రామగిరి భిక్షం, ట్రైబ్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రంలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థూపం ఆవిష్కరణ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్, సంగన్న, వీరబోయిన ఐలయ్య, కొదుమూరి నాగేశ్వర్‌రావు, కూనూరు యుగంధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హోలీ వర్డ్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



నవతెలంగాణ-మహబూబాబాద్

హోలీవర్డ్స్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం మహబూబాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాన్ని వీక్షణ కోసం క్షేత్ర పర్యటన నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అనుదీప్ భాషి కర్ల తెలిపారు శుక్రవారం విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో ఉన్నటువంటి అన్ని డిపార్టుమెంట్ల మీద అవగాహన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనుదీప్ ఉపాధ్యాయులు వీరన్న, హైమావతి, సిబ్బంది ఐలయ్య, హైస్కూల్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో..ఓపెన్ గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లోని కృష్ణవేణి టాలెంట్ అండ్ కిడ్స్ కింగడమ్ స్కూల్‌లో ఓపెన్ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి , డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, ప్రీతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సుమారు 300 ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆనందింప చేస్తాయని వారికి ఒక మధురానుభూతిని కలిగిస్తాయన్నారు. ఈకార్యక్రమ ంలో విద్యార్థిని విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పోషకాహారంతోనే తల్లిబిడ్డల ఆరోగ్యం క్షేమం

అంగన్‌వాడీ టీచర్ భాషిపంగు ఉమారాణి

నవతెలంగాణ-మరిపెడ

పోషకాహారంతోనే తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని అంగన్‌వాడీ టీచర్ బాషిపంగు ఉమారాణి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం నీలికుర్తి సెక్టార్ లోని రేఖ్యా తండా అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణీ ఆహ్వాన కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆశావర్కర్ బి.కైక ఆయా గంపి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.